నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
21 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు





## నరసరావుపేటలో..
# జన ప్రభంజనం



- సామాజిక సాధికారత యాత్రలో పోటెత్తిన జనసంద్రం
- సత్తా చాటిన గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- అత్యంత ఉత్తేజపరితం ఆనంద హేల
- గొంతెత్తిన సామాజిక చైతన్యం
- -సీఎం జగన్‌ది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం - మంత్రి ఆదిమూలపు సురేష్
- దోచుకో, పంచుకో, తినుకో చంద్రబాబు పాలసీ - మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- నరసరావుపేటను జిల్లా చేసి చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన సీఎం జగన్ - ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**

నరసరావుపేట జనసంద్రమైంది. వైసిపి నిర్వహించిన సామాజిక సాధికారత బస్సుయాత్రకు జనం పోటెత్తారు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సభను సక్సెస్ చేయడంలో విజయవంతంగా పనిచేశారు. సోమవారం నరసరావుపేట నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించారు. సభకు స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి నేతృత్వంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇక సాయంత్రం నరసరాపుపేట మిగతా 3వ పేజీలో





## రవి కవనానికి.. "విమల"కిరీటం

### పల్నాటి కవి క్రోసూరు రవికి పురస్కారం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

పల్నాడు.. ఆధిపత్య రక్కసిని తన భుజస్కందాలపై మోస్తున్న పల్నాడు ఎన్నో రక్త చరిత్రలు రాసింది. గ్రామాల ఆధిపత్యంతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని చంపుకునే స్థాయికి చేరుకుంది. కక్షలు, కార్పణ్యాలు.. ఆధిపత్యమే ఆలంబనగా జీవనం సాగించిన చరిత్రనే చూసాం. కానీ పల్నాడు లోతుల్లోకి వెళితే దైవచింతనతో పాటు, సాహితి సౌరభాలను కూడా వెదజల్లుతోంది. పల్నాటి భౌగోళిక స్వరూపాన్ని శ్రీనాధుడు చిత్రిక పడితే, దానికి సంబంధించిన పల్నాటి సోదర కవులు, బోధిలవీడు కాశీపతి అవధాని, అప్ప కవి, ఈ పురస్కారాన్ని అందుకున్న చిట్టిపోలు కృష్ణమూర్తి, కవితతో తనకంటూ ప్రత్యేకను సంతరించుకున్న మాచర్ల కు చెందిన జగన్నాథ చారి, వచన కవిత్వంలో ఎన్నో అవార్డులు రివార్డులు పొందిన వైహెచ్ కె మోహన్ రావు, దాచేపల్లికి చెందిన ఉపాధ్యాయుడు, కవి క్రోసూరు రవికుమార్ ఇప్పటికీ పల్నాటి మిగతా 3వ పేజీలో



## స్పందన అర్జీలను గడువులోగా
# పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్య నుండి అందిన అర్జీలను పరిశీలించి సత్వరమే హేతుబద్దంగా పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 237 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా మిగతా 3వ పేజీలో

## అండగా నిలవండి -
# ఆశీర్వదించండి

### - మేయర్ కావటి మనోహర్ నాయుడు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎంతో మేలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలబడి, వైయస్ జగన్‌ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారువై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, వైసీపీ గుంటూరు క్లస్టర్ – 2 పరిధిలోని ఏటీ అగ్రహారం జీరో లైన్, మాన్యం, 90వ సచివాలయంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పూర్తి వివరాలతో కూడిన బోర్డులను స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి, క్లస్టర్ – 2 అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి తదితరులతో కలిసి మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ అందుగుల సంతోష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కావటి మనోహర్ మాట్లాడుతూ, దివంగత మిగతా 3వ పేజీలో





# మాతృ మరణాలను నివారించాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం
### రక్తహీనత ఉన్న గర్భిణిలను గుర్తించి వైద్యం అందజేయాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో మాతృ మరణాలు నివారించేందుకు గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని విసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలో గత జూన్ మాసము నుండి అక్టోబర్ మాసము వరకు తెనాలి, గుంటూరు, మేడికొండూరు, పొన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఆరు (6) మాతృ మరణాలపై సంబంధిత వైద్య అధికారులతో, బాధితుల బంధువులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మిగతా 3వ పేజీలో

## అద్దె పేరుతో... ఆక్రమించుకొని ఇబ్బంది పెడుతున్నారు

**పెన్షనర్ల ఆవేదన..!**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ వారి అఫీసు గదిని అద్దె పేరు తో అక్రమంగా ఆక్రమించుకొని, గత 16 ఏళ్లుగా ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ షాప్ నడుపుతూ... ఖాళీ చేయమంటే చేయకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెన్షనర్స్ అసోసియేషన్ వారు ఆవేదన వెలిబుచ్చారు. ఆ గదిని వెంటనే ఖాళీ చేయాలని కోరుతూ. ఈ నెల 15 వ తేదీ నుండి పెన్షనర్లు అంద రూ అక్కడ నిరవధిక ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నా రు. అయినా తమను ఎవరు కనికరించడం లేదని వారు వాపోతున్నారు. "ఎంత అన్యాయమయ్యా ఇది?
ఖాళీ చెయ్యాలి వెంటనే మా గది! న్యాయమైన కోరిక గదా మాది! అధికారులు పట్టించు కొరేమయ్యా హతవిధీ!! అంటూ...సత్తెనపల్లి పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, సత్తెనపల్లి కొండవీటి అంతయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు మా మరణం ఆలకించాలని సత్తనపల్లి పెన్షనర్స్ అసోసియేషన్ వారు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## చంద్రబాబు కి రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరం-మేకలదాసు



దుర్గి,మేజర్ న్యూస్ :మాజీ ముక్య మంత్రి చంద్రబాబు కి రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు.సోమవారం విలేక రులతో ఆయన మైలాడుతూ తప్పు డు కేసులు న్యాయ స్థానాల్లో నిలబడవని న్యాయ స్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడాం అని తప్పుడు కేసులు న్యాయా స్థానాల ముందు నిలబడ˘వని జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అద్వర్యం లో గడిచిన వారం రోజులుగా నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగి శాయి. సోమవారం బాలల హక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) నిర్వహణలో ఈ కార్యక్ర మం జరిగింది.. ముఖ్య అతిథిగా మాజీ అసిస్టెంట్ ప్లీడర్ (ఏజిపి) దాసరి చిట్టిబాబు హాజర య్యారు. బాలల హక్కులు, బాధ్యతల గురించి పిల్లలకు వివరిం చారు. పుస్తక పఠనం వలన కలిగే ప్రయో జనాలు గురించి చెప్పారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అద్యక్షులు డా.పివి సుబ్బారావు పాల్గొని విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. తొలుత గ్రంథాలయ ప్రముఖుల చిత్ర పటాలకు పూల దండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గేయా ల పోటీ నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డి.ఆర్.ఎన్. ఎస్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బెల్లం కొండ వీరాంజనే యులు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధి చుక్కా విన్సెంట్ పాల్ దార్ల బుజ్జిబాబు, గ్రంధాలయ ఇంచార్జ్ అధికారి ఎమ్.నాగుల్ మీరా వలి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తొలి కార్తీకమాస వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్: అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. సోమవారం రెంటచింతల మండల లోని సత్ర శాల పల్నాటి పుణ్యక్షేత్రమైన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా వైఎస్ఆర్సిపి గోలి గ్రామం సర్పంచ్ మున్నా మున్నా చంద్రశేఖర్ నాయుడు 2000 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతు పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినం దనియమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. మాట్లాడుతు సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఆలయ ప్రధాన అర్చకులు చిట్యాల శివ శర్మ ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం నెల రోజుల పాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి తెలిపారు. అనంతరం పంచాయతీ డిఇ పాశం శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీ ఏఈ కే నరేందర్ రెడ్డి , తాసిల్దార్ కే పుల్లారా వు లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో. పురంశెట్టి గురవయ్య నాయడు, ట్రస్ట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ బాపణపల్లి శ్రీనివాసరావు, గోలి పంచాయతీ సెక్రెటరీ సుబ్బారావు, గోలి విఆర్వో నాసర రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తిక శోభ



రెంటచింతల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పల్నాటి పుణ్యక్షేత్రం సత్రశాలతో పాటు మండలంలోని వివిధ శివాలయాలు సోమవారం కార్తిక శోభతో అలరారా యి.శివునికి ప్రీతికరమైన సోమవారం ఈ కార్తిక మాసంలో తొలి సోమవారం కావడంతో ఆధ్యాత్మికపరంగా పవిత్ర మైన దినంగా భావించి మండలంలోని శివాలయాలకు భక్తులు విశేషంగా తరలి రావడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం శోభిల్లింది. పురాతన శైవక్షేత్రమైన సత్రశాలలో భక్తులు సమీప పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలాచరించారు.తెల్లవారుజాము నుంచే ఆలయాలకు తరలి వచ్చి శివానుగ్రహం కోసం ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి నైవేద్యాలు సమర్పిం చారు.శివారాధనల అనం తరం ఆలయ ప్రాం గణాల్లో కార్తిక దీపాలను వెలిగిం చారు.పూజారులు పంచా మృతాలతో అభిషే కాలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోష కాల సమయంలో ఇంటిలోని పూజ గదిలో దీపారాధనలు చేసి నక్షత్ర దర్శనం అనంతరం సమీప శివాలయాలకు వెళ్లి పరమేశ్వరుని దర్శించుకుని ఆలయాల్లో దీపారాధనలు చేశారు. ఈ సందర్భంగా సత్రశాలలో 2000 మంది భక్తులకు ఆలయ ధర్మకర్తల మండలి అన్నదాన కార్యక్రమం నిర్వహించింది.

## 20 వేల ఆర్థిక సహాయం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో... సోమవారం అచ్చంపేట కు చెందినవీరవల్లి వెంకట సాయి తేజషు కు 20,000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వెంకట సాయి తేజషు బీటెక్ మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. ఇంటర్మీడియట్, టెన్త్ క్లాసులో ఉత్తమమైన మార్కు లు సంపాదించి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని స్థాని కులు, సత్తెనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుని కొత్త రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. వారికి స్థానిక అమ్మవారి దేవాలయంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు మధుసూదన్ రావు, ఆర్యవైశ్య చలివేంద్ర సం ఘం మాజీ అధ్యక్షులు కొత్త లక్ష్మయ్య చేతుల మీదుగా 20 వేల రూపాయలు స్కాలర్ షిప్ కింద అందజేయడం జరిగింది. తమ పిలుపుమేరకు కేవలం ఒక్క రోజులోనే సహాయం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్య వాదాలు తెలియజేశారు రామకృష్ణ. ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగరి మధు మాట్లాడుతూ... ఆర్యవైశ్య యువజన సంఘం ఎంతో సమాజ సేవకి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో కొత్త లక్ష్మయ్య, గోశాల అధ్య క్షులు మాడా రమేష్, చలివేంద్ర సంఘం సభ్యులు, వేమా ప్రసాద్, కొత్తూరు విశ్వేశ్వరరావు, చిలకల వాసు, అన్నా సుమన్, జవాజి రవికృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరి హరే రామచంచయ్య, తిరుమల సుధాకర్, శ్రీనివాసు పాల్గొన్నారు.

# రవి కుమార్ కు జాతీయ సేవ పురస్కారం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారులు, రంగస్థలం నటులు బెజగం రవి కుమార్ కి " జాతీయ సేవ పురస్కారం " "జాతియ పౌరాణిక నట శేఖర" " పురస్కారం దక్కింది. గ్రేస్ ఫౌండేషన్, లిటిల్ ఛాంప్స్ అకాడమీ అఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం జూని యర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో జాతీయ బాలల దినో త్సవ సందర్బంగా ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన వారికీ జాతీయ సేవ పురస్కారాలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు పట్టణానికి చెందిన గ్రేస్ సంస్థల అధ్యక్షుడు కె . షెలం రాజు ముఖ్య అతిధిగా, పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మహిత, డాక్టర్ రవి బాబు,పుర ప్రముఖు లు మహబూబ్ భాషా, మస్తాన్ రావులు హాజరై పురస్కార గ్రహీతలకు పురస్కారాలను ప్రధానం చేసారు.ఈ పురస్కారం పొందిన వారిలో పల్నాడు జిల్లా, సత్తెనపల్లి కి చెందిన వర్ధమన పౌరాణిక కళా కారుడు బెజగం రవి కుమార్ కి " జాతీయ పౌరాణిక నట శేఖర" పురస్కారం ప్రధానం చేసారు. రవి కుమార్ కి బంగారు గజ లక్ష్మి ప్రతిమ,జ్ఞాపిక ప్రశంస పత్రం, శాలువను ప్రధానం చేసా రు. ఈ. కార్య క్రమంలో రవి కుమార్ పౌరాణిక పద్యాలు, పాటలు, రారాజు దుర్యోధన డైలాగ్స్ చెప్పి ప్రేక్షకులను రంజింప చేసారు.. లిటిల్ ఛాంప్స్ అధినేత బుచ్చేశ్వరరావు పురస్కారం గ్రహీతలకుఅభినందనలు తెలిపారు. సత్తెనపల్లి లోని పలు కళా సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు రవి కుమార్ ని అభినందించారు.

## గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా క్విజ్ పోటీలు



దుర్గి,మేజర్‌న్యూస్: 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా దుర్గి గ్రంధాలయంలో శనివారం గ్రంధాలయ అధికారి పులిబండ్ల వేణు గోపి ఆధ్వర్యంలో విద్యార్థులకు జూనియర్ ,సీనియర్ విభాగం లో క్విజ్ పోటీలు నిర్వహించారు.జూనియర్ సీనియర్ విభాగాలలో జరిగిన క్విజ్ పోటిలలో పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలకు న్యాయనిర్ణేతలు గా యర్రం ఏడుకొండలు, అబ్బాస్ మాస్టర్ లు వ్యవహరించారు.జూనియర్ విభాగంలో ప్రధమ స్థానం ఎపి మోడల్ స్కూల్, ద్వీతీయ స్థానం శ్రీ హర్ష పబ్లిక్ స్కూల్, తృతీయ స్థానం సేక్రెడ్ హర్ట్స్ హై స్కూల్ కు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థుల బృందాలు విజేతలుగా గెలుపొం దారు. అదే విధంగా సీనియర్ విభాగంలో ప్రధమ స్థానం లో ఎపి మోడల్ స్కూల్, ద్వీతీయ స్థానం లో సేక్రెడ్ హర్ట్స్ హైస్కూల్, తృతీయ స్థానంలో దుర్గి జడ్పీ హెచ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల బృందాలు విజేతలుగా గెలుపొందారని గ్రంధాలయ అధికారి పులి బండ్ల వేణుగోపి ప్రకటించారు.ముఖ్య అతిధులు గా రిటైర్డ్ యం.ఇ.ఓ.శెట్టిపల్లి గోపాలరావు పాల్గొని పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు యర్రం కొండలు మాస్టర్ క్విజ్ ను నిర్వహిం చారు.ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు జరుగుతాయని వేణుగోపి తెలిపారు. ఈకార్యక్రమం లో గ్రంధాలయ సిబ్బంది మాచర్ల మేర్సీ ,యోబు, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై" కన్నా" ఫిర్యాదు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలోని "ముసాయిదా ఓటర్ల జాబితాలో" జరిగిన అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనాకు సోమవారం మాజీ మంత్రివర్యులు, కన్నా లక్ష్మీనారాయణ ఫిర్యా దు చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఇటీవల విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితా గురించి, ఓటర్ల జాబితా ముద్రణలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి "బోగస్ ఓట్లను" తొలగించాలని కన్నా లక్ష్మీనారాయణ స్వయంగా ఎన్నికల కమిషనర్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు.

## స్కిల్ కేసు రాజకీయం జగన్ కుట్ర అని తేలిపోయింది: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పెట్టిన నైపుణ్యాభివృద్ధి కేసు వందకు వంద శాతం రాజకీయ ప్రేరేపితం, జగన్ కుట్ర అని తేటతెల్లమైందని మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారా వు పేర్కొన్నారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకి బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాలే చంద్రబాబు ఏ తప్పు చేయలేదనడానికి, జగన్ ప్రభుత్వ కుట్రలు, సీఐడీ అత్యుత్సాహానికి నిదర్శ మని ప్రత్తిపాటి అన్నారు. ఇంతకాలంగా మేం చెబు తునే ఉన్నాం చంద్రబాబు ఏ తప్పు చేయలేదని, ఇప్పు డు న్యాయస్థానం ఆదేశాలే నిజం ఏమిటో ప్రజలకు తెలిశాయని చెప్పారు.

# రవి కవనానికి.. "విమల"కిరీటం

(మొదటి పేజీ తరువాయి)

కీర్తి పతాకాలను ఎగురవేస్తూనే ఉన్నారు. తినే పద్యంలో పల్నాటి కవులను సత్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత 30 ఏళ్లుగా సాహితీ రంగంలో అనేక సేవలందించిన దాచేపల్లి కి చెందిన క్రోసూరు రవికుమార్ కు విమల సాహితీ సంస్థ అవార్డును అందజేసింది. ఇదిలా ఉండగా,గత కొన్ని దశాబ్దాలుగా దాచేపల్లి పరిసర ప్రాంతాల్లోనూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోనూ రచయితల సంఘాల ప్రధాన కార్యదర్శిగా సాంఘిక సేవా కార్యక్రమాల వ్యాఖ్యాతగా ,కవిగా కథా రచయితగా కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు రవికుమార్ కి రచన రంగంలోనూ బోధనా రంగంలోనూ ,కృషిచేసి ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా కూడా చేశారు. చేసిన కృషికి గుర్తిస్తూ పురస్కారాన్ని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం జరిగిన సభలో అందించారు. ఈ సభలో అధ్యక్షులుగా నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ , మరియు ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ ప్రభుత్వ జీఎస్టీ కమిషనర్ శ్రీ జెల్ది విద్యాసాగర్ ఐఆర్ఎస్, మరియు ప్రఖ్యాత వాగ్గేయకారుడు తెలంగాణ ఎమ్మెల్సీ శ్రీ గోరటి వెంకన్న మరియు ఆచార్య కొలకలూరి ఇనాక్, మౌలానా అబుల్ కలాం హిందీ విశ్వవిద్యాలయం ఆచార్యులు జీవి రత్నాకర్ తెలుగు ప్రాచార్యులు కోయి కోటేశ్వరరావు. ప్రఖ్యాత రచయిత్రి రోహిణి వంజరి మొదలగువారు చేతుల మీదుగా సత్కారం అందించారు ఇదే సభలో జల్దీ విద్యాసాగర్ గారి తోటమాలి మాలిమి కవిత్వ సంపుటిని ఆవిష్కరించి సమీక్షించారు.

## స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ సకాలంలో ఫిర్యాదులు పరిష్కరిస్తే బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లవని తెలియజేస్తూ ఇకపై పరిష్కరించవలసిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన అర్జీలను పరిష్కరించిన పిదప సక్సెస్ స్టోరీస్ అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఖాళీగా వున్న 14 యండీయు వాహన ఆపరేటర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో 24 గంటల్లో , 48 గంటల్లో పరిష్కరించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, తదుపరి జరుగబోయే కార్యక్రమం నాటికి పెండింగ్ అర్జీలు లేకుండా చూడాలన్నారు. ఏ.పి. సేవా పోర్టల్ లో బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్స్ జారీకి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , మెప్మా , హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకటనారాయణ, వేణుగోపాల్ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, డిఎం అండ్ హెచ్ఓ డా. శ్రావణ బాబు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేశ్ , జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖాధికారి బి. రవీంద్ర , సిపిఓ శేషశ్రీ , సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ , డిఈఓ శైలజ , చేనేత శాఖ ఏ.డి వనజ, ఐసీడీ ఎస్ పీ.డీ ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అండగా నిలవండి - ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిలా పేదల జీవితాల్లో మార్పు తెచ్చిన ముఖ్యమంత్రి మరొకరు లేరని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో ఆయన ఒకడుగు ముందుకు వేస్తే... రాజన్న తనయుడు జగనన్న నాలుగడుగులు ముందుకు వేసి పేదల జీవితాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో జరిగిన మేలును దృష్టిలో ఉంచుకుని జగన్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ళ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, జరిగిన మంచి గురించి ప్రజలకు మరోసారి తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ క్రమంలో మాన్యం సచివాలయంలో జరిగిన కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటిని అమలు పరచని వైనాన్ని ప్రజలకు సోదాహరణంగా వివరిస్తూ ముందుకు సాగుతామన్నారు. క్లస్టర్ - 2 అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, జగన్ హయాంలో మేనిఫెస్టోలో చెప్పినవే కాక చెప్పనివి కూడా అమలు చేసిన నిజాలను ప్రజలు నిశితంగా పరిశీలించి స్వయంగా తమంతట తామే జగన్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. వై ఏపీ నీడ్స్ జగన్, సామాజిక సాధికారత యాత్ర కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా లభిస్తున్న అనూహ్య స్పందనే అందుకు నిదర్శనమని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, వైసీపీ గుంటూరు క్లస్టర్ - 4 అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వైసీపీ గుంటూరు క్లస్టర్ - 3 అధ్యక్షుడు బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు అడకా పద్మావతి, సాధు రాజేష్, షేక్ రోషన్, మార్కెట్ బాబు, అచ్చాల వెంకటరెడ్డి, గురవయ్య, పడాల సుబ్బారెడ్డి పార్టీ నేతలు సురసాని వెంకటరెడ్డి, ఉడతా కృష్ణ, దాసరి రమేష్, మేరువ నర్సిరెడ్డి, చల్లా కోటి, అశోక్, జన్నత్, కోట వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు బెయిల్ రాకతో

# 101 కొబ్బరికాయలు కొట్టిన దేశం నేతలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు స్కిల్ డెవలప్మెంట్ కేసులో సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేశారుఈ. సందర్భంగా రాజేంద్ర నగర్ లోని శ్రీ సాయి మందిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు101 కొబ్బరికాయలు కొట్టారు కార్యక్రమం తెలుగు దేశం పార్టీ యువత నాయకుడు పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. చంద్రబాబు కు రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరంగా ఉందన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో. నిలబడమని తేలి పోయిందన్నారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడాం. అని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యాఖ్యాదించారు. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మానుకోవాలన్నారు. జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఇప్పటికీ సీఐడీ బుకాయించడం సిగ్గుచేటు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 53 రోజులు జైలులో ఉండటం చాలా దురదృష్ట కరమని చెప్పారు తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు భారతదేశ మరియు వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారందరూ వారి యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు నిరసనలు ఆందోళనలు చేశారు. ఎప్పుడు లేదు ఒక నాయకుడిని అరెస్ట్ చేస్తే ప్రజల్లో ఆందోళన మరియు ఆగ్రహావేశాలు చూసాము. రామాయణం, మహాభారతంలో. ధర్మం గెలిచింది, ఇపుడు కూడా ఆలస్యం అయినా దరమే గెలిచింది ముఖ్యమంత్రి జగన్ పెట్టిన కేసులన్నీ కూడా తప్పుడు కేసులు అని కొని నెలల్లో ఎలక్షన్ కి పోతా ఉంటే మమ్మల్ని ప్రజల మధ్యకు వెళ్ళనీయకుండా చేయాలనో, మా శ్రేణులను నిర్వీర్యం చేయాలనో, మా కార్యకర్తల మానసిక ధైర్యాన్ని దెబ్బతీయాలి అని తప్పుడు ఆలోచనలతో చేస్తు ఉన్నాడు. ఈ అంశాలన్నీ ప్రజలు అర్థం చేసుకున్నారు. నయంతపాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు గారు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారు.అని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పశ్చిమ నాయకులు డాక్టరు నిమల శేషయ్య, మానం శ్రీనివాస్, రామినేని వెంకట రావు,ఎంపీ కార్యాలయం దేవినేని కరుణ చంద్రబాబు, వేములపల్లి విఠల్, దామోదర్ చౌదరి,రామకృష్ణ, చంద్ర మౌళి తెలుగు యువత నాయకుడు పెరవల్లి పవన్ కుమార్.మరియు జనసేన నాయకులు, తెలుగూ దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మాతృ మరణాలను నివారించాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రసవాల కోసం వెళ్ళినప్పుడు వారు నివసించే ప్రాంతంలోని వైద్య అధికారులు అక్కడ ఉన్న వైద్య అధికారులకు సమాచారం అందించడంతో పాటు వారు రెగ్యులర్‌గా అక్కడ వైద్య సేవలు పొందేలా సమన్వయం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పరిరక్షించేందుకు, వారు సుఖంగా ప్రసవించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, వాటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. మాతృ మరణాలపై కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో ఇదే తరహాగా మరణాలు జరుగకుండా మెరుగుపరచుకోవలసిన వైద్య సేవలపై నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత కారణంగానే ఎక్కువగా ప్రసవాలు ప్రాణంతకంగా మారుతున్నందున గర్భం దాల్చిన మూడవ నెల నుండే వైద్యులు పర్యవేక్షణలో చికిత్స పొందాలని, వారిలో హిమోగ్లోబిన్ శాతం పెరిగేలా మందులు ఇవ్వడంతో పాటు తీసుకోవలసిన పౌష్టికాహారం పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.హై రిస్క్ గర్భిలను ముందుగానే గుర్తించి సమీపంలో వున్న జిల్లా ఆసుపత్రికి ట్యాగ్ చేయడంతో పాటు, ప్రసవానికి ముందుగానే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రభుత్వం కల్పించిన ఉచిత రవాణా సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రావణ బాబు, డిసిహెచ్ఎస్ సుబ్రమణ్య రాజు , ఐసిడిఎస్ పీడి ఉమాదేవి, డిప్యూటీ డియం అండ్ హెచ్ డా. అన్నపూర్ణ, మాతృ మరణాల కమిటీ మెంబర్ రాధిక రాయుడు, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి డా.రత్న మన్మోహన్, డిఐఓ డా.కే.వి.సుబ్బరాజు, ప్రొపిసర్ ఓబిజి హెచ్ఓడి డా. వి.అనైనా , జిజిహెచ్ వైద్యులు డా.సుష్మిత, డా.ప్రదీప్ రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ కే. శాంత కుమారి, తదితర వైద్య అధికారులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో.. జన ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

పట్టణంలో జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రులు, ఇతర నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ

చంద్రబాబు తన హయాంలో పదవులను ఉన్నత వర్గాల వారికి అమ్ముకున్నారని, అదే సీఎం జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు ఇచ్చి అన్ని విధాలుగా ప్రోత్సాహం ఇచ్చారని స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. నరసరావుపేట జిల్లా కావడం దాదాపు 65 సంవత్సరాల కల అని, ఇక్కడి ప్రజల ఆకాంక్షను సీఎం జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమ పథకాల కింద డీబీటీ ద్వారా 560 కోట్లను నియోజకవర్గ ప్రజలు పొందారని, దీంతోపాటు నాన్ డీబీటీ ద్వారా మరో రూ.280 కోట్ల లబ్ది ఇక్కడి ప్రజలకు అందిందని, ఇక సుమారు 80 వేల మందికి ఏదో ఒక మంచి జరిగిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. త్వరలో నరసరావు పేట పట్టణానికి కోర్టులు వస్తాయని అన్నారు. రూ.150 కోట్లు వెచ్చించి జేఎన్‌టీయూ కళాశాలను అభివృద్ధి చేశాం, శివారు ప్రాంతంలో మంచి నీటి ట్యాపులు, డ్రెయిన్లు వేశాం, రోడ్లు వేశామని ఎమ్మెల్యే తెలిపారు. టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీల కోసం 110 ఎకరాలు ప్రధాన రహదారి పక్కనే తీసుకుని పేదలకు అందజేశామని అన్నారు. రొంపిచర్లలో కేంద్రీయ విద్యాలయానికి అనుమతులు, చిలకలూరి పేట, నరసరావుపేట బైపాస్ నిర్మాణానికి అనుమతులు వచ్చాయని, ఇవన్నీ అభివృద్ధి కార్యక్రమాలు కాదా అని ఎమ్మెల్యే తెలిపారు.

**మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ..**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులను సీఎం జగన్ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని మంత్రి మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. పేదలైన దళితులకు ఎంతో మేలు జరిగిందని, బీసీలు తల ఎత్తుకుని తిరుగుతున్నారని, మైనార్టీలు సంతోషంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీఎం జగన్ 2.75 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే అందులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 80 శాతం మంది ఉన్నారని మంత్రి తెలిపారు. 2024లో దొంగలు అందరూ కలిసి వస్తున్నారని వారి కపట నాటకాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా ఉండి గెలిపించుకోవాలని అన్నారు.

**మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..**

ఎన్నికల్లో గెలిచిన అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి అందరికీ పథకాలు అందించాలని కలెక్టర్లకు సూచించారని అలాంటి నాయకుడు దొరకడం మన అదృష్టమని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. పేదరికం నిర్మూలనకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని మంత్రి చెప్పారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఫీజ్ రీయంబర్స్‌మెంట్ తీసుకొచ్చి ఎంతో మంది ఇంజినీర్లను తయారు చేశారని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు తన హయాంలో దోచుకో, దాచుకో, పంచుకో, తినుకో అనే నినాదంతో జైలుకు వెళ్లారని, తోడు దొంగలు అందరూ కలిసి మరోసారి దోచుకోవడానికి సిద్ధం అయ్యారని మంత్రి ఆరోపించారు.

**ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ..**

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఇవాళ ప్రజల ముందుకు రావడం గర్వంగా ఉందని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. నవరత్నాలు పథకాలు అని చెప్పి వాటిని అమలు చేశామని మంత్రి చెప్పారు. బీసీలను మంత్రులను చేసింది, రాజ్యసభకు పంపిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అని ఎంపీ స్పష్టం చేశారు. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం చేశామన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఎన్నో మార్పులను సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని ఎంపీ తెలిపారు. ఇక జిల్లాలో వరికపూడిశాల ఎత్తిపోతల పథకం, రూ.3 వేల కోట్లతో రహదారుల నిర్మాణం, గురజాలకు వైద్య కళాశాల, మూడు కేంద్రీయ విద్యాలయాలను తీసుకొచ్చామని ఎంపీ తెలిపారు.

**మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ..**

సీఎం జగన్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. దళిత వర్గానికి చెందిన తనని మంత్రిని చేశారని, మరికొందరిని ఉపముఖ్యమంత్రులను చేశారని మంత్రి తెలిపారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక సాధికారత సీఎం జగన్‌తోనే సాధ్యమని మంత్రి తెలిపారు. డప్పు కళాకారులు, చర్మ కళాకారులు, పద్మసాలీలు, ఇతర వర్గాల వారికి ఆర్థిక సాయం చేసి వారి ఇబ్బందులను తొలగించిన నాయకుడు సీఎం జగన్ అని మంత్రి సురేష్ తెలిపారు. దమ్ము, ధైర్యం ఉన్న వ్యక్తి సీఎం జగన్ అని మంత్రి పేర్కొన్నారు. చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ఇవాళ ఆపసోపాలు పడుతున్నారని, ఇనాళ్లు ఎన్నో స్కాములు చేసి స్టేలు తెచ్చుకున్న చంద్రబాబు ఆటలు ఇక సాగవని మంత్రి సురేష్ తెలిపారు. కులాల మధ్య చిచ్చుపెట్టే వ్యక్తి చంద్రబాబు అని మంత్రి పేర్కొన్నారు. రూ.కోట్లు పెట్టి ఇవాళ చంద్రబాబు బెయిల్ తెచ్చుకున్నారని మంత్రి సురేష్ ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియంలో పేదలు చదువుకోవడం పవన్ కల్యాణ్‌కు ఇష్టం లేదని, అతనిది పెత్తందారుల భావజాలం అని మంత్రి స్పష్టం చేశారు. 2014లో చంద్రబాబు 500 వందలకు పైగా హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మంత్రి తెలిపారు.

**ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ..**

పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలని కలలు కంటున్న నాయకుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం తీసుకొచ్చి టాప్ 100 యూనివర్సిటీల్లో చదివే పిల్లలకు రూ. కోటి వరకు స్కాలర్ షిప్ సీఎం జగన్ ఇస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ముస్లింలకు కల్పించారని, సీఎం జగన్ మరో అడుగు ముందుకేసి ముస్లింలకు అనేక పదవులు ఇచ్చారని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

షేక్ హమదున్ w/o షేక్ జిలాని డోర్ నెం.15-7-56, ఇస్లాం పేట, పొన్నూరు కు చెందిన నా ఒరిజినల్ డాక్యుమెంట్స్( నెం.2400/2001) గ్రామ డి నంబర్ 400/3 పొన్నూరు ఐలాండ్ సెంటర్ వద్ద పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నంబరుకు సంప్రదించగలరు. సెల్ నెం. 7815912218

# సామాజిక సాధికారతయాత్ర ఎన్నికల శంఖారావంకు నాంది

- -ఈనెల 26న గురజాలలో సామాజిక సాధికార యాత్ర
- -నియోజకవర్గానికి 53 నెలల్లో 1500 కోట్లు
- -సంక్రాంతికి అభివృద్ధి బ్రోచర్లు విడుదల చేస్తాం
- -పదవుల్లో కూడా సామాజిక చైతన్యం చూపించాం
- -సాధికారత సభ సక్సెస్‌లో పల్నాడు పౌరుషాన్ని చూపిస్తాం
- -గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడి



గురజాల రూరల్, మేజర్‌న్యూస్: రాజకీయ నాయకుల వేగం పెరిగింది. యాత్రల మీద యాత్రలు జరుగుతు న్నాయి. వైసిపి ప్రభుత్వం సామాజిక సాధికారతను క్షేత్ర స్థాయికి తీసుకు వెళ్లేందుకు సామాజిక సాధికారత బస్సు యాత్రను ప్రారంభించింది. ఇప్పటికే పల్నాడు జిల్లాలో అనేక ప్రాంతాల్లో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఈనెల 26వ తేదీన గురజాల గురజాలలో నాలుగు గంటలకు సామాజిక సాధికారత సభ జరగనున్నట్లు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమ వారం గురజాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనేక అంశాలు ప్రస్తావించారు. గడచిన 53 నెలల్లో ప్రజల నియోజకవర్గాన్ని 1500 కోట్లతో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 60 నుంచి 65 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించడం జరిగింద న్నారు. కార్పొరేషన్లు కూడా ఏర్పాటుచేసి ఆయా కార్పొరేషన్లలో జరిగిందన్నారు. అదేవిధంగా క్యాబినెట్లో చోటు కల్పించారన్నారు. చాలా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని సంక్రాంతికి బ్రోచర్ విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి తేడా చూపిస్తామన్నారు. ఈ అభివృద్ధి నమూనా నే రానున్న ఎన్నికలకు శంఖారావంగా పని చేస్తుందన్నారు. గురజాల నియోజకవర్గం నుంచి వైసిపి గెలుపు మొదలవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయడంలో పల్నాటి పౌరుషం చూపిస్తామన్నారు.

ఇదిలా ఉండగా, గురజాల నియోజకవర్గం పరిశీలిస్తే ఎమ్మెల్సీలుగా ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించారన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు పదవులను కూడా ఇచ్చామన్నారు. రెండు మార్కెట్ యార్డులు ఉంటే ఎస్సీ 1 బీసీ 1 ఇచ్చామన్నారు. ఓసి స్థానాల్లో కూడా సామాజిక సాధికారత సాధించమన్నారు. విలేకరుల సమావేశంలో గురజాల మార్కెట్ చైర్మన్ ఆంధ్రయ్యా, నాయకులు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రెగ్యులర్ బెయిల్‌పై మండల తెదేపా హర్షం



పెదకూరపాడు మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడుకి హైకోర్ట్ రెగ్యులర్ బైలు ఇవ్వడం పట్ల పెదకూరపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు లు హర్షం వ్యక్తం చేశారు. కక్ష కట్టి ఏఆధారాలు చూప కుండా అధికారాన్ని దుర్వినియోగ పరచి సిఐడి చేత అక్రమ కేసు బనాయించి 53రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచి మధ్యంతర బైలు పై వచ్చి 20 రోజులు కావస్తున్నా నేటికీ బనాయించిన కేసుకి ఆధారాలు చూపించకుండా కాలయాపన చేస్తుంటే ఈ రోజు హైకోర్ట్ మొట్టికాయ వేసి అన్ కండిషన్ బైలు మంజూరు చేసింది. ప్రజలు అధికారం ఇస్తే పాలించడం చేత కాక ఆ ప్రజలనే పీడించి నియంత మనస్తత్వాన్ని చాటుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అర్హత కలిగిన ఓట్లు తొలగించి దొంగ ఓట్లు చేర్పించిఎలాగైనా మళ్ళీ గెలవాలి అని చూస్తున్నాడని ఇలాంటి కక్ష పూరిత ఫాక్షనిస్ట్ మనస్తత్వం కలిగిన మాఖ్యమంత్రికి రాభోయే ఎన్నికలలో ఆ ప్రజలే తప్పకుండా బుద్ధి చెపుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డిని కలిసిన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనటరింగ్ సభ్యులు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: సోమవారం నరసరావు పేటలోని ఏ.1 కన్వెన్షన్ హాల్‌లో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ని డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు. పల్నాడు జిల్లా లో యస్సి, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం, వారిని చైతన్య వంతం చేయటం కోసం తిరుగుతున్న డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులకు కనీస గౌరవ వేతనం కల్పించాలని విజయసాయిరెడ్డిని కోరారు. అభ్యర్థనను క ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ద్రుష్టి కి తీసుకెళ్ల నున్నట్టు విజయసాయి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోట సుబ్బు మాదిగ, వటేపు మరియా దాస్, బొల్లా సుధతో పలువురు పాల్గొన్నారు.

## 30 వడ్డెర కుటుంబాలు వైసిపిలో చేరిక



దాచేపల్లి మేజర్‌న్యూస్: దాచేపల్లి పట్టణానికి చెందిన 67 8 వార్డులకు చెందిన సుమారు 30 వడ్డెర కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించారు. క్వారీ కొట్టుకుంటూ జీవనం సాగించే వడ్డెర సామాజిక వర్గం ను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య,వైస్ చైర్మన్ ఖాదర్ బాషా, తిరుపతి రెడ్డి, వార్డ్ ఇంచార్జ్ కనుమల్లపూడి గోపి, మునగ నిమ్మయ్య, కొత్త కొత్వాల్ సైదా తదితరులు ఉన్నారు.

# ఆంధ్ర సిమెంట్స్‌లో మైన్స్ భద్రతా వారోత్సవాలు




దాచేపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలపాడు శివారులో ఉన్న ఆంధ్ర సిమెంట్స్‌లో 38వ గనుల భద్రత వారోత్సవాలను సోమవారం ప్లాంట్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఈభిక్షారెడ్డి జెండా ఎగరవేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఉద్యోగి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించా లన్నారు. ఎక్కడ పనిచేసిన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. గనులలో పని చేసే ఉద్యోగులు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు సంస్థ అనేక సౌక ర్యాలు కల్పిస్తుంది అన్నారు. ప్రతి వ్యక్తి జీవన విధానం, వృత్తిలో భద్రతను పాటించడంతోపాటు ఆరోగ్య రక్షణను అంతర్గత భాగంగా మలుచుకునేలా అవగాహన ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం గనుల భద్రత వారో త్సవాల్లో ఈవిషయాలు చెబుతున్నప్పటికీ దురదృష్టవ శాస్తు కొన్ని సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అలాంటివి కూడా జరగకుండా ప్రతి వ్యక్తి భద్రతను పాటించాలన్నారు. కుటుంబాలకు మేలు చేసినట్లుగా ఉంటుందన్నారు. గనుల వారోత్సవాల్లో చెప్పిన విధంగా ప్రతి వ్యక్తి భద్రతను పాటించాలన్నారు. అందుకే వారోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. విషయాన్ని



పరిశ్రమలలో, పనిచేసే ఉద్యోగులు గుర్తుం చుకోవాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మైండ్ సైజు నేత నరసింహులు, నరేందర్ రెడ్డి సుబ్బారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, సత్య సాయి శంకర్ నారాయణ రెడ్డి నాగభూషణం రామకృష్ణ ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైన్స్‌లో పనిచేసే ఉద్యోగులు ప్రతిజ్ఞ కూడా చేశారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం గింజుపల్లి తండా గ్రామానికి ధారవత్ చిరం జీవి నాయక్ కుమార్తె ధారవత్ మోక్షిత(5 సంవత్సరాలు)కు కాళ్లు వంకర తిరిగి నడవలేని పరిస్థితిలో ఉన్నది ఆపరేషన్‌కు సుమారు రెండు లక్షల రూపాయలు అవసర మని తాము భరించే పరిస్థితిలో లేమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అచ్చంపేట మండలం నీలేశ్వర పాలెం తండ గ్రామానికి చెందిన రమేష్ నాయక్ ఇటీవల కిడ్నీలు డ్యామేజ్ అయ్యి వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకొని రాగానే వెంటనే మొన్న మాచర్లలో జరిగిన ముఖ్యమంత్రి సభ వద్ద స్పందన సెల్‌కు వీరిని తీసుకొని వెళ్లారు. మాన వత దృక్పథంతో వీరికి ఒక్కొ క్కరికి లక్ష రూపాయలు చొప్పున ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపా యలు మంజూరు చేయిం చారు. ఈరోజు వారికి క్రోసూరు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే నంబూరు శంకర రావు అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించవచ్చన్నారు. పేదలకు సాయం చేసేందుకే సీఎంఆర్ఎఫ్ ఉందని ఎన్నో జీవితాలను నిలబెట్టిందన్నారు.

## రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

చిలకలూరిపేట , మేజర్ న్యూస్: పట్టణంలోని 27 వార్డు గుండయ్య తోట రాగన్నపాలెం తిరుపతమ్మ గుడి వద్ద 16 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రఫాని మాట్లాడుతూ త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు, 27వ కౌన్సిలర్ ఈశ్వర



శ్రీలక్ష్మి, మున్సిపల్ డిఈ రమణ, ఏఈ జ్యోతి, పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి,కో ఆప్షన్ నెంబర్ అల్లా బక్షు, వార్డు నాయకులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయం గెలిచింది చంద్రబాబుకు బెయిల్



రెంటచింతల మేజర్‌న్యూస్: గత 55 రోజులుగా రిమాండ్ ఖైదీగా జైలు జీవితాన్ని గడిపిన మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబుకు రాష్ట్ర హైకోర్టు స్కిల్ డెవలప్మెంట్ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై మండల కేంద్రమైన రెంటచింతలలో స్థానిక బస్టాండ్ సెంటర్లో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల తెదేపా నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం తేదేపా శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. తెదేపా శ్రేణులతో కలిసి నిర్వహించిన సమావేశంలో టిడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా తన కక్ష సాధింపు చర్యలను మాని రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో చేర్రెడ్డి కృష్ణారెడ్డి,మూలి రాజారెడ్డి,దండే శివయ్య, మామిడి రవి, దానయ్య, సిద్దయ్య, షేక్ బుజ్జి,మారాసు శ్రీను, లింగయ్య, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ కలిగించేందుకు గ్రంథాలయాలు దోహదం



చేబ్రోలు, మేజర్ న్యూస్ : గ్రంథ పఠనం ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ కలగడంతో పాటు మేధస్సు పెరుగుతుందని గుంటూరు హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అన్నారు. సోమవారం చేబ్రోలు మండలం వేజెండ్ల శాఖ గ్రంథాలయంలో జరిగిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు గ్రంథాలయ శాఖ అధికారి డి శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. మాజీ ప్రిన్సిపాల్ జి కమలయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న యువతీ యువకులు, ఖాళీగా ఉండకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయడం వల్ల వారిలో మేధస్సు పెరుగుతుందనీ చెప్పారు. దీంతోపాటు గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఒక మంచి పుస్తకం చదివితే విజ్ఞానం సంపాదించేందుకు వీలు పడుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను గ్రంథాలయాల వైపు దృష్టి సారించి ప్రోత్సహించాలనీ చెప్పారు. వారం పాటు కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాల్లో వేజెండ్ల శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి శివ నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం ముగింపు కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బండ్లమూడిశివరామకృష్ణ, తాడి బోయిన నాగేశ్వరావు గారు, ఎక్స్ ప్రిన్సిపల్ హిందూ కాలేజ్ జి .కమలయ్య తెలుగు మాస్టారు జడ్పీహెచ్ఎస్ స్కూల్ వేజెండ్ల. ఎన్. విజయలక్ష్మి హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలు, తెలుగు పద్యాలు, డిబేట్, క్రికెట్, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. అతిథులు గ్రంథాలయాలకు ప్రాముఖ్యత విద్యార్థులు గ్రంథాలయాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు.

# క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు : సీఐ బండారు సురేష్ బాబు



పెదకాకాని మేజర్ న్యూస్ : జీవితంలో రాణించాలంటే విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ముఖ్యమని పెదకాకాని మండల పోలీస్ స్టేషన్ అధికారి సిఐ బండారు సురేష్ బాబు పేర్కొన్నారు 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 బాలబాలికల అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో గల శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజుల నుంచి నిర్వహించారు ఈ పోటీలలో 13 జిల్లాలకు చెందిన 416 మంది బాల బాలికలు వివిధ విభాగాల పోటీలలో పాల్గొనగా 120 మంది కోచ్ మేనేజర్లు 25 మంది ఎంపైర్లు పోటీలను సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు ఈ నెల 18 నుంచి 20 వరకు జరిగిన ఈ పోటీలలో బాలికల విభాగంలో విజయనగరం జట్టు ప్రథమ స్థానంలో నిలవగా అనంతపురం ద్వితీయ స్థానం గుంటూరు తృతీయ స్థానంలో నిలిచాయి బాలుర విభాగంలో విజయనగరం జట్టు ప్రథమ స్థానంలో నిలవగా కడప జట్టు ద్వితీయ స్థానంలో నెల్లూరు జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది క్రీడాకారులను నిర్వాహకులు ప్రత్యేకంగా ఎంపిక చేశారు ఎంపికైన క్రీడాకారులు వచ్చేనెల చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరగబోవు జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు పోటీలలో చివరి రోజు సోమవారం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకాకాని సిఐ బండారు సురేష్ బాబు ప్రత్యేక అతిథులుగా జిల్లా పరిషత్ సభ్యురాలు గోళ్ళ జ్యోతి హాజరయ్యారు ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన జట్టులను సీఐ ప్రత్యేకంగా అభినందించారు వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ క్రీడలతో మానస ఉల్లాసం కలుగుతుందని జీవితాన్ని బ్యాలెన్స్ గా కొనసాగించడానికి క్రీడా స్ఫూర్తి ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలని చిన్న చిన్న విషయాలకు కృంగిపోకుండా పరిష్కార మార్గాల వైపు పయనించాలని అన్నారు జీవితంలో ఓటమి తర్వాత గెలుపు ఉంటుందని దృఢంగా సంకల్పించాలని సూచించారు జడ్పిటిసి గోళ్ళ జ్యోతి మాట్లాడుతూ చదువు తోపాటు క్రీడలకు కూడా విద్యార్థులు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని క్రీడలతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు క్రీడా పోటీలకు రాష్ట్రస్థాయి పరిశీలకులుగా వచ్చిన ఏ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు క్రీడల నిర్వహణకు శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీతోపాటు ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు ఉపాధ్యాయులు సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని అన్నారు జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి జి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 బాలబాలికల అంత ర్జాతీయ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ మన జిల్లాలో నిర్వహించడం సంతోషకరమని ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంతో పోటీలలో పాల్గొన్నారు అని క్రీడా పోటీలు విజయవంతం కావడానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# దుగ్గిరాల కమ్యూనిస్టు మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల కమ్యూనిస్టు కార్యాలయం నందు సోమవారం రైతు సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్న శివశంకర్ హాజరై ఈనెల 27 28 తేదీల్లో విజయవాడలో జరగనున్న మహా. ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ, ధర్నాకు సంబంధించి సభలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రధానంగా మోడీ ప్రజా వ్యతిరేక, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ధర్నాను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో. బిజెపి పాలనలో ఉన్న ప్రధానమంత్రి మోడీని గద్దె దించాలనే ఉద్దేశంతోనే ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు వ్యవసాయం లో రైతు పండించిన పంటలకు రెట్టింపు ఆదాయం ఇస్తానని ఎన్నికల్లో మోడీ వాగ్దానం చేశారని, ఆయన అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల.కు నిరసనగా రైతాంగం వంద రోజులు పాటు మహా ధర్నాలు నిరసనలు తెలియజేస్తున్నామన్నారు .విద్యుత్ బిల్లులు తగ్గించి. మోటారు మీటర్ల ను వెనక్కు తీసుకోవాలని, రైతుకు చట్టపరమైన గిటుబాటు ధరను కల్పించాలన్నారు .ఈ సమావేశంలో రైతు సంఘం కార్యదర్శి యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు భీమవరపు అమ్మిరెడ్డి, కె. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఉన్నత వికాసానికి ఉపయోగపడతాయి

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాల య శాఖ ఆధ్వర్యంలో పలు. కార్యక్రమాల.ను నిర్వహించారు .దీనిలో భాగంగా సోమవారం గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కే .లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ బి. లలితానంద ప్రసాద్. లు హాజరై విద్యార్థులకు పలు విషయాలపై ప్రాధాన్యత. కల్పించడం జరిగిందన్నారు. గ్రంథాలయాలు ఉన్నత విద్యకు ఎంతగానో ఎంతగానో దోహదపడతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి గ్రంథాలయి ఇన్చార్జి బి స్వాతి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీ గా మార్చిన ప్రభుత్వం



పెదకాకాని మేజర్ న్యూస్ : వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రచార ఆర్భాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీ గా మార్చారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ పేర్కొన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య రంగం కొత్తపుంతలు తొక్కుతుందని ప్రచారం చేసుకుంటున్నా వైకాపా ప్రభు త్వం తమ మంత్రులు ఎంపీలకు అనారోగ్యం వస్తే మాత్రం ఆంధ్రప్రదేశ్ వైద్యంపై నమ్మకం లేక మెరుగైన వైద్యం కోసం పొరుగు రాష్ట్రాలకు క్యూ కడుతున్నారని ప్రజలకు మాత్రం ఆంధ్రప్రదేశ్ లో అద్భుతమైన వైద్యం ఉందని నమ్మబలుకుతున్నారని ప్రజలను మభ్యపెడుతున్నారని ఇది వైకాపా పాలనలో మన రాష్ట్రంలో వైద్యరంగ దుస్థితి అని అన్నారు గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన 514 కోట్ల నిధులను దారి మళ్ళించారని దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉందని డిమాండ్ చేశారు వైద్యరంగంలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని పుకార్లు పుట్టించే ప్రభుత్వం సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించడంలో దేశవ్యాప్తంగా ఏపీ 23వ స్థానానికి పడిపోయిందని గమనించాలన్నారు 2017ా18లో నీతి అయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్ లో వైద్యరంగం అభివృద్ధిలో ఏపీ నాలుగో స్థానంలో నిలిచిందని అయితే అది ఇప్పుడు ప్రస్తుతం పదవ స్థానానికి పడేసారని అన్నారు విజయవాడ హెల్త్ యూనివర్సిటీ నిధులు 400 కోట్లు దారి మళ్లించి ఖజానా ఖాళీ చేశారన్నారు వైద్య శిబిరాల నిర్వహణకు వైద్య శాఖ నుంచి నిధులు కేటాయించకుండా పంచాయతీలపైనే ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు చంద్రబాబు హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేశాయన్నారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పేదల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరిచేందుకు 33 కొత్త పథకాలను నాడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అమలు చేశారని గుర్తు చేశారు నాడు వైద్యరంగంలో ఏర్పాటు చేసిన మాతా శిశువులకు ఉపయోగకరమైన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎన్టీఆర్ బేబీ కిడ్స్ వంటి పథకాలను కూడా వైకాపా ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందన్నారు వైద్య ఖర్చు వెయ్యి రూపాయలు దాటితే ఉచిత వైద్యం పేదలకు అందిస్తామన్న జగన్మోహన్ రెడ్డి వాగ్దానం నీటి మూటగానే మిగిలిపోయింది అన్నారు.

# సామాజిక చైతన్యం కలిగించేందుకు గ్రంథాలయాలు దోహద పడతాయి.. తాసిల్దార్ కే కళ్యాణి




తుళ్లూరు మేజర్ న్యూస్ : గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే భాండాగారాలని వాటి ద్వారా సామాజిక చైతన్యం లభిస్తుందని తుళ్లూరు తాసిల్దార్ కే కళ్యాణి పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ 56వ ముగింపు వారోత్సవాలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేస్తూ ఎంతో జ్ఞానం పెంపొందిస్తుందని అన్నారు ప్రతి రోజు గ్రంథాలయాలకు వెళ్లే అలవాటును చేసుకోవాలని తద్వారా ప్రపంచంలో జరిగేటువంటి విషయాలను విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు అని అన్నారు వారం రోజులుగా వివిధ పోటీలు నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థులకు ఆమె బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి గిరిధర్ కుమార్ ఆర్ ఐ ఆర్ రాజేశ్వరరావు ఈఓపిఆర్డి పి. నాగనంద్ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు వి ఆర్ ఏ కోటేశ్వరరావు . ప్రభుత్వ .ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ప్రశంసా పత్రాలను అందుకున్నారు

## ఘనంగా లలితా పీఠాధితుల తిరు నక్షత్ర వేడుకలు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: గుంటూరు చౌడవరంలోని లలితా పీఠంలో శ్రీ విద్యోపాసకులు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ మేళ్ళచెరువు సుబ్రమణ్య శర్మాజీ (తిరు నక్షత్ర )పుట్టిన రోజు వేడుకలు శిష్య బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పీఠంలో రుద్ర యాగం,ఈశ్వరునికి లక్ష బిల్వార్చన అభిషేక,అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం శర్మాజీ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. పుట్టిన రోజును పురస్కరించుకుని బాటసారులకు అన్నప్రసాద (దత్త బిక్ష) వితరణ చేశారు. లలితా పరమేశ్వరి అమ్మవారి కరుణతో లోకం సుభిక్షంగా ఉండాలని, అమ్మని కొలుస్తూ సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని పీఠాధిపతులు శర్మాజీ అనుగ్రహ భాషణం చేశారు.

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలిగా ఆదిలక్ష్మి ఏకగ్రీవం




పొన్నూరు మేజర్ న్యూస్ : గు ంటూరు జిల్లా శాఖ అధ్యక్షురాలిగా శ్రీమతి బి ఆదిలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక జె. ఎం .ఆర్ ఫంక్షన్ హాలు నందు ఆదివా రం జరిగిన జిల్లా 49వ మహాస భలలో ఈ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా ఏపీ యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవ కోటేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గుంటూరు జిల్లా ఏపీ యు టీ ఎఫ్ శాఖ ప్రతినిధుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా శ్రీమతి బి ఆదిలక్ష్మి, ఎం కళాధర్ లు ఎన్నిక కాగా జిల్లా గౌరవ అధ్యక్షునిగా పీవీ శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షులుగా జి వెంకటేశ్వర్లు శ్రీమతి ఏఎల్ శివపార్వతి, జిల్లా కోశాధికారిగా ఎండి గయాసుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కోటేశ్వరరావు తెలిపారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులు ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన ఏపీ యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

## పేద ఇంటి శిరీషను గెలిపించాలి



తెనాలి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం,కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇం డిపెండెంట్ అభ్యర్థినిగా ఎన్నికల బరిలో ఉన్న పేద ఇంటి,పట్టభద్రు విద్యావంతురాలు, శిరీషను సమతవా దులు,మానవతావాదులు,ఆ నియోజ కవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలని, ఏపి రాష్ట్ర నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు మేడిబోయిన గంగా యాదవ్ విజ్ఞప్తి చేశారు.సోమవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలు విద్యావంతులైన నిరుద్యోగులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని,ఆమె చేసిన వ్యాఖ్యలను, ఆడపిల్ల అని కూడా చూడకుండా కేసులు పెట్టి వేధించారని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశం మొత్తం ఆమె గెలుపును కాంక్షిస్తున్నారని,ఇప్పటికే ఆమెకు బిజెపి తన మద్దతు ప్రకటించిందన్నారు. తమ సంఘం కూడా ఆమెకు మద్దతుగా ప్రచారం చేయడానికి వెళుతున్నా మన్నారు. విద్యావంతులైన నవ యువత రాజకీయాల్లోకి రావాలని, బ్రష్టు పట్టిపోయిన రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఏర్పడిందని, అది శిరీష తోటే ప్రారంభమైందన్నారు. రానున్న రోజుల్లో ఏపిలో కూడా,పెను మార్పు రాజకీయాలను ప్రజానీకం ఆశిస్తున్నారని, విద్యావంతులైన కొత్త తరం నాయకత్వాన్ని ముందుకు నడిపిస్తామన్నారు.

# టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ మంజూరు



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెదేపా అధినేత చంద్ర బాబు నాయుడు కు హైకోర్టులో బెయిల్ మం జూరు కావడంతో రాజధాని ప్రాంతంలో టిడిపి నేతలు హర్షం వెలిబుచ్చారు సోమవారం రాజధాని అమరావతిలోనే తు ల్లూరు మండలం వెలగపూడి గ్రామంలో గుంటూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు రాజధాని గ్రామాల్లో టపాసులు కాల్చి రైతులు మహిళలు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కక్షపూరిత విధానాన్ని ఇప్పటికైనా విడనాడాలని అన్నారు రాష్ట్రంలో నిరంకుశత్వం పాలన కొనసాగుతుందన్నారు అంబేద్కర్ రాజ్యాంగం అమలయిందని రాజారెడ్డి రాజ్యాంగానికి చెల్లు చీటీ ఇచ్చేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు ప్రజాక్షేత్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు పుట్టి రామచం ద్రరావు టిడిపి సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు నూతల పాటి రామారావు కట్టా నరసింహారావు వేజెండ్ల శివప్రసాద్ బెజవాడ నరేంద్ర పోతురాజు శ్రీనివాసరావు పి వీరయ్య చిలుకూరు వెంకటరెడ్డి తదితర మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాల్లో పాల్గొన్నారు

# కోతలకు సిద్ధంగా ఉన్న వరి పైరు





దుగ్గిరాల, మేజర్ న్యూస్ : అనేక వడుదుడుకుల మధ్య ఖరీఫ్ సాగు ఎట్టకేలకు కోతలకు సిద్ధమ యింది. ఖరీఫ్ సాగులో వరి నాట్లు వేసినది మొదలు పంట చేతికొచ్చేదాకా సేద్యం చిందించి కష్టపడే రైతన్నల పరిస్థితులు రైతులకు అనుకూలి ంచడం లేదు. నాట్లు వేసినప్పటినుండి దుబ్బు చేయడం, తదుపరి పొట్టకు రావడం, కంకి వచ్చి కోతలకు సిద్ధమవుతున్న తరుణంలో వర్షాలు, గాలి వానలు, తుఫాన్లు తట్టుకుని కోతకు వచ్చేవరకు కష్టాలు పడుతుంటారు. ఈ మధ్యలో వరిపై దోమ వ్యాపించడంతో పాటు తెగుళ్లు సంభవించటం క్రిమిసంహారక మందులు వాడడం యధావిధి గానే జరుగుతుంటుంది .ఇప్పటివరకు ఎకరాకు 15,000 రూపాయలు పెట్టుబడులు పెట్టడం జరిగిందని వాయుదేవుడు, ప్రకృతి కనికరిస్తే ధర. లు పలికితే రైతుకు వరి పంట లాభ సాటిగా ఉం టుందన్నారు. గత ఏడాది వరి పంటల తరుణంలో వర్షాలు కురిసి ధాన్యం తడిసి రైతులకు ఏమి మిగలలేదని అప్పుల పాలైనారని అయినప్పటికీ సేద్యం చేయడం తప్ప, ఏమీ తెలియని రైతన్నలు యధావిధిగాని ఖరీఫ్ కి శ్రీకారం. చుట్టడం జరిగింది. మరో రెండు మూడు వారాల లో కోత లకు సిద్ధమవుతున్నాయని దిగుబడులు, ధరలు ఆశాజనకంగా. ఉంటే రైతన్నల ఇంట. సి రులు పంట తప్పదంటున్నారు. దుగ్గిరాల మండలంలో ఈ ఏడాది 20వేల ఎకరాల్లో వరి పైరును సాగు చేశారని దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి .శిరీష తెలిపారు .వరితో పాటు పసుపు, మినుము ,అరటి పంటలను కూడా వేయడం జరిగింద న్నారు. మండలంలోని గొడవర్రు గ్రామంలో వరి కోతను కోసి ప్రయోగాత్మకంగా నూర్పిడి చేయగా ఎకరానికి 40 బస్తాల దిగుబడులు రావడం జరిగిందని శిరీష తెలిపారు. దుగ్గిరాల మండలంలోని రైతులందరూ దళారీల వద్దకు వెళ్లకుండానే ప్రభుత్వ ధరకే కొనుగోలు చేసేందుకు త్వరలో ఆర్బీకేలను ప్రారంభించను.నట్లు వ్యవసా యాధికారి శిరీష తెలియజేశారు. వరి పంట అనంతరం మొక్కజొన్న పంటకు సంబంధించి ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుం దన్నారు .ఏది ఏమైనా వ రి పంట అనేక వడు దుడుకులను తట్టుకుని దిగుబడులు సాధించను న్నట్లు తెలియడంతో, రైతన్నలు కాస్తంత ఆనం దంలో మునిగి తేలుతున్నారు.

# కోట్ల సంక్షేమం అందిస్తున్న జగనే మళ్ళీ గెలవాలి




తెనాలి, మేజర్ న్యూస్ : ప్రతి వార్డులో కోట్లసంక్షే మం అందిస్తున్నజగన్ ప్రభుత్వమే మళ్ళీ రాష్ట్రంలో మళ్ళీ రావాలని తెనాలి మున్సిపల్ ఛైర్మన్ తాడిబో యిన రాధికా రమేష్ అన్నారు.సోమవారం సాయంత్రం 14 వార్డు సచివాలయంలో "జగన్ ఎందుకు కావాలి" కార్యక్రమాన్ని ప్రారంభస్తూ ఆర్థికంగా 25 ఆర్థికేతరంగా 8 పథకాల వెరసి 33 పథకాలలో 17కోట్ల 13లక్షల తో ఈవార్డు ప్రజల కు అందించి వార్డులోని నిరుపేదలకు ఆదుకొన్నా రని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన వారుంటే వారందరికీ సంక్షేమ పథకాలన అందించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఇంతటి సంక్షేమంతో బిసిలకు సాధికారత అందించిన జగన్ ను ,సానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వచ్చే ఎన్నికలలో ఆశీర్వదించాలన్నారు. అనంతరం సచివాల యంలో సంక్షేమ బోర్డుల సంక్షేమ ముల బోర్డు ప్రదర్శన ప్రారంభించి సెంటర్లో వద్ద జెండా ఎగువేశా రు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జస్వంతరావు తెనాలి టౌన్ ఆర్య వైశ్య అద్యక్షులు మద్దాళి శేషాచ లం , తిరుమలశెట్టి శ్రీరాములు (ఎన్సిసి శ్రీను),కౌన్సిలర్ వీరవసం తరాయలు డిఈ నాగభూషణం, వైకాపా నాయకులు సచివాలయ సిబ్బంది వారు వాలం టీర్లు గృహసారథులు ప్రభృతులు పాల్గొన్నారు.

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవము ముగింపు



మంగళగిరి మేజర్ న్యూస్: గ్రంథాలయ వారో త్సవాలలో భాగంగా ఏడవ రోజు సోమవారం మంగళగిరి శాఖా గ్రంధాలయం అవరణ లో ముగింపు కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిథులుగా ఎమ్ ఆర్ ప్రసన్న కుమార్ పౌర గ్రంథాలయ శాఖ సంచాల కులు, మంగ ళగిరి అకౌంట్ ఆఫీసర్ ఎస్ సుధా పాల్గొన్నా రు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాల యొక్క ప్రాము ఖ్యతను మరి యు వాటి ఉపయోగం నిజజీవితంలో ఏ విధంగా ఉంటుందో తెలియ చేసారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసియున్నారు. నిర్వహించిన కార్యక్రమంలో నీతి కథలు విద్యార్థులచే రాయించడం, తెలుగు పద్యాలు చెప్పించడం, వ్యక్తిత్వ పోటీలు, డిబేట్, చిత్రలేఖనం( డ్రాయింగ్) పోటీలుపై పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ను అందచేశారు. ఈ కార్యక్రమమునకు గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం కృష్ణ , షేక్ గఫూర్ , దాసు, మరియు సిబ్బంది డి.ఎస్.కె శర్మ నాగ కుమారి , నసీమా, సుమతి, నవీన్, వంశీ ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పల్లె పిలుస్తోంది కార్యక్రమం



ఈపూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొగ్గరం గ్రామంలో సోమవారం జనసేన ఆధ్వర్యంలో పల్లె పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.జనసేన అధిష్టానం పిలుపు మేరకు ఐదో రోజు పల్లె పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా కార్యదర్శి నిశంకరావు శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంట పొలాలు నాయన పరిశీలించి, పంట వేయడం వలన జరిగిన నష్టం గురించి రైతులని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పొన పాల నరసయ్య, ఉపాధ్యక్షులు నిశంకరావు అంకారావు,బొగ్గరం గ్రామ పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి బుచ్చయ్య, పార్టీ నాయకులు శీలం నరసింహారావు,సోమిశెట్టి వెంకటేశ్వర్లు,కారుపల్లి నాసరయ్య రైతులు పాల్గొన్నారు.

## ప్రజల వద్ద కే పాలన



నకరికల్లు, మేజర్‌న్యూస్: బి గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల వద్ద కు పాలనను తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. నకరికల్లు గ్రామ సచివాలయం 2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సచివాలయం 2 పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. 34 కోట్ల 75 లక్షల 10వేల 083 రూపాయల సంక్షేమం మరియు అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు భవనం రాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ రైతులకు వడ్డీ లేని రుణాలు, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం, కులం మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా సంక్షేమ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్సిపి జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి దూదేకుల హుస్సేన్ బి భాష సర్పంచ్ పరస అంజమ్మ మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శాగం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు వైద్య సదుపాయాలు అందించాలి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పెన్షనర్లకు సంబంధించి అన్ని జబ్బులకు ఈ హెచ్ ఎస్ కార్డు కింద ఉచితంగా పూర్తి వైద్య సౌకర్యాలు కల్పించాలని పెన్షనర్స్ అసోసియేషన్ మాచర్ల యూనిట్ అధ్యక్షులు నంద నరసింహయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ భవన్లో జరిగిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ సెక్రెటరీ రామకృష్ణారావు హాజరై మాట్లాడుతూ పెన్షనర్లకి సంబంధించి ఇప్పటివరకు ఇవ్వవలసిన అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇప్పటికి పెన్షనర్లు అనేక మంది బకాయిలను అందుకోకుండానే కాలం చేశారని ఇలా ఎంత మాత్రం కొనసాగరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాబోయే జనవరి ఫిబ్రవరి మాసాలలో పెన్షనర్లు అందరూ లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని అలాగే ఇన్కమ్ టాక్స్ రిటర్న్ పంపే విధానాన్ని అసోసియేట్ అధ్యక్షులు మర్రెడ్డి సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గాలిబ్, సుబ్బారావు, ఈశ్వరయ్య, రామారావు, శరభయ్య, దేవదానం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'చంద్రబాబు గారికి రెగ్యులర్ బెయిల్ తో నిరాశ నిస్పృహలో వైసిపి'



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు గారిని తప్పుడు కేసులతో నిర్బంధించాలని చూసిన ప్రభుత్వానికి స్కిల్ డెవలప్మెంట్ కేసులో నేడు హైకోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ చెంపపెట్టు లాంటిదని ఎందుకు అంటున్నాను అంటే, ఏదైతే మీరు ఆరోపణలు చేశారో, రెండు సంవత్సరాలు తరువాతలో పేరు లేకపోయినా 37వ నిందితుడిగా పేర్కొని 53 రోజులు జైల్లో ఉంచి కనీసం ఒక ఆధారం కూడా కోర్టుకి చూపలేకపోవడం తో కోర్టు వ్యాఖ్యానించిన తీరు చెంపపెట్టు కాదా అని అన్నారు. చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేసిన విధానమే తప్పు, దానిని కప్పిపుచ్చుకోవటం కోసం నానా రకాలుగా యాగి చేసి, 370 కోట్లు, 225 కోట్లు, 27 కోట్లు ఇలా నానా రకాలుగా అబద్దాలను వల్లేవేసి కోర్టులను తప్పుదారి పట్టించి కూడా ఒక్క ఆధారం చూపులేకపోవడం సిగ్గుచేటు, నిప్పులాంటి చంద్రబాబునాయుడుకి మరక అంటించాలనుకుంటే మాడి మసైపోతారని తెలిపారు.చంద్రబాబు నాయుడు కి రెగ్యులర్ బెయిల్ మంజూరు అయిన తర్వాత కొంతమంది మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారు, చంద్రబాబు నాయుడు కి వచ్చింది బెయిల్ మాత్రమే, అతనేమీ నిర్దోషి కాదు అని సిగ్గు లేకుండా ఇంకా మాట్లాడుతున్నారని వారిని చూస్తే జాలేస్తుంది జగన్మోహన్రెడ్డి బెయిల్ పై కాదా ఉంది పది సంవత్సరాల నుంచి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న మాట వాస్తవం కాదా అని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి లాగా 43 వేల కోట్లు అటాచ్మెంట్ చేయలేదు, కోర్టు మాత్రం మీరు చేసిన ఆరోపణలకు ఎక్కడా సరైన సాక్షాలు లేవని స్పష్టంగా చెప్పింది, మీ కల్లబొల్లి మాటలు నమ్మే రోజులు పోయాయి రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని తెలిపారు.

## 'ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి'



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: టిడిపి బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ సోమ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాము అనే వ్యక్తి సంగండైరీ వద్ద సెక్యూరిటీ సిబ్బం దితో గొడవపడితే... పోలీసులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై సెక్షన్ 307 క్రింద నాన్ బెయిలబుల్ కేసు పెట్టడం దుర్మార్గం అన్నారు. సంగం డైరీ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.. ఎంతోమంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. సంగండైరీని లాక్కోవాలని శతవిధాలా ప్రయత్నం చేసారని సంగండైరీని లేకుండా చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగినా వల్లకాని పరిస్థితి.. సంగండైరీ మీద పెట్టిన కేసుల్లో ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. సంగండైరీని ఏమి చేయలేకపోయామనే కక్షసాధింపుతో ఆరోజు నుండి ధూళిపాళ్ళ నరేంద్రని ఇబ్బందు లకు గురిచేస్తూనే ఉన్నారని నిజంగా హత్యలు, దుమ్మిలు చేసినవాళ్ళని పోలీసులు ఎక్కడా అరెస్టు చేసిన పాపాన పోలేదని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. టిడిపి బిసి నాయకుడు చంద్రయ్యను అత్యంత పాశవికంగా హత్య చేసిన హంతకులు బ్రహ్మాండంగా తిరుగుతున్నారని నిరం తరం ప్రజల్లో ఉండే మనిషి... ఆ సంఘటనకు సంబంధం లేకపోయినా ధూళిపాళ్ళను కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమ భాద్యతలను పూర్తిగా విస్మరించి వైకాపాకు బానిసత్వం చేయడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. ధూళిపాళ్ళ నరేంద్రపై అక్రమ ంగా పెట్టిన సెక్షన్ 307 కేసును వెంటనే ఎత్తివేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గంగాధర్ హెచ్చరించారు.

## ఉర్సు ఉత్సవాలకు రఫాని కి ఆహ్వానం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ కడపలోని ఈనెల 25 నుం చి 30 వరకు జరగబోవు అమీన్ పీర్ (పెద్దదర్గా) దర్గా ఉర్సు ఉత్సవాలకు చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానికి ఆహ్వానం అందింది.ఆయనకు ముస్లిం పెద్దలు మరియు 13వ వార్డు ఇన్చార్జి షేక్ సుభాని ఆహ్వాన పత్రిక అందజేశారు.

## 13 వ సచివాలయంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం




పిడుగురాళ్ళ టౌన్,మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల పట్టణం లోని 13వ సచివాలయం ఎల్ఐసి కృష్ణారావు బజార్లో సోమవారం సాయంత్రం వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమంకోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల వద్దకే పాలను తీసుకువచ్చారన్నారు. అలాగే బడుగు బలహీన పేద వర్గాలను ఆదుకునేందుకు ఆయా వర్గాలకు సంబంధించి పలు పథకాలను రూపొందించి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ప్రజలంతా మరలా ఎన్నుకొని ముఖ్యమంత్రి చేయాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,ఆ సచివాలయ పరిధిలో లబ్ధి పొందిన పథకాల వివరాలతో కూడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొమ్మ ముక్కం టి, వైసిపి నాయకులు కె గురవాచారి, కౌన్సిలర్ వాసుదేవ రెడ్డి, జూలకంటి శ్రీనివాసరావు, అన్నెం బంగారు రెడ్డి, ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## శివాలయానికి ఒక లక్ష వెయ్యి నూట పదహార్లు విరాళం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన పఠాన్ జ్యువలరీస్ అధినేత మరియు పఠాన్ చినసత్తార్ ఖాన్ ట్రస్ట్ అధ్యక్షుడు యూసుఫ్ సోమవారం కళామందిర్ సెంటర్లో నిర్మాణంలో ఉన్న శివాలయానికి ఒక లక్ష వెయ్యి నూట పదహార్లు నిర్మాణంకోరకు విరాళంగా అందజేశారు. శాసన మండలి సభ్యులు, మర్రి రాజేశేఖర్ గృహంలో జరిగిన ఓ సమావేశంలో ఆయన చేతుల మీదుగా ఈ విరాళాన్ని ఆలయ కమిటీ కి అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడితూ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ ద్వారా యూసఫ్ పఠాన్ చేస్తున్న సేవలను కొనియాడారు. గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. ట్రస్ట్ చైర్మన్ యూసఫ్ ఖాన్ మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు, నిరుపేదలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూత అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభలు సాయి శివ, తవ్వ చలపతిరావు, ఆరాద్యుల రామ కృష్ణ, ఆలయ అర్చకులు, సురేష్, తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## వెండి త్రిశూలం బహూకరణ



నకరికల్లు, మేజ ర్న్యూస్: నర్సింగపాడు గ్రామంలో వేంచేసియు న్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత మరక తలింగ చంద్ర మౌళీశ్వర స్వామి వారికి కార్తీక సోమ వారం సందర్భంగా తిరువీధుల శ్రీనివాసరావు పద్మావతి దంపతులు మూడు కిలోల వెండి త్రిశూలంను ఆలయ ధర్మకర్త కు సమర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిశూలం విలువ 225000/- రూపాయలని వారు తెలిపారు.

## మున్సిపల్ అవుట్సోర్సింగ్, అప్కాస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలిలి



మాచర్ల, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలలో పని చేస్తున్న 40 వేల మంది కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి బండ్ల మహేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన జరిపి, అనంతరం కమీషనర్ ఇవి రమణ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి బండ్ల మహేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలలో నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్నా వారికి ఉద్యోగ భద్రత లేకుండా 20 నుండి 25 సంవత్సరాలుగా పని చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెకు వెళతామని మహేష్ హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్మిక సంఘ నాయకులు రమణ, ఇసాక్, మరియమ్మ, సాగర్ బాబు, యు రమణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: అమరావతిలోని బండ చేను కాలనీలో రూ.10 లక్షల విలువైన ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీలో వాసులతో మమేకమై స్థానిక సమస్యలపై చర్చించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణంతో కొన్ని సమస్యలు తీరతాయని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

రెంటచింతల మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రెంటచింతల లో స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎల్ జి హెచ్ స్కూల్ హెచ్ఎం పద్మజ మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటేషన్ పోటీ నిర్వహించడం జరిగిందన్నారు, వాటిలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు, వారు మాట్లాడుతూ విద్యార్థులు స్కూలు చదువుతోపాటు గ్రంథాలయంలోని పుస్తక పాటించేసి విద్యార్థిని విద్యార్థులు సుజనాత్మకతను పెంచుకోవాలన్నారు.

# స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి వెంటనే పరిష్కరించాలని నేర విభాగం ఏఎస్పీ శ్రీనివాసరావు కోరారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరిగిం ది. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పి ప్రకాష్ బాబు, ట్రాఫిక్ డిఎస్పి బాలసుందర్ నిర్వహించినారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. సదరు సమస్యలు పరిష్కరించాలి అని వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వారు సూచించారు.

# చంద్రబాబుకు బెయిల్ సందర్భంగా సంబరాలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు సంపూర్ణ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో గుంటూరులోని వారి కార్యాలయం నందు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధికారప్రతినిధి కల్లూరి శ్రీనివాస్, గుంటూరు రూరల్ మండలం అధ్యక్షుడు ఇమ్మడి లీలా మల్లేశ్వరావు , 46డివిజన్ కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, ఐటీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచుమర్తి శేషు, క్లస్టర్ ఇంచార్జ్ మద్రి సాంబశివరావు, అజితేష్ చక్రవర్తి, 46వ డివిజన్ అధ్యక్షుడు రావిపాటి రామారావు, గుంటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు తెల్లమేకల రమేష్, మారిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించి తక్షణమే చెల్లించాలని ఏపీ జిఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషాలిసోమ వారం కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో. జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పత్రిక ప్రకటన విడుదల చేసినారు ఈ సందర్భంగా చాంద్ భాషా మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా తీసుకొని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు గత రెండు సంవత్సరములుగా పెండింగులో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ బిల్లులు మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు ఏపీ జి ఎల్ ఐ బిల్లులు వీటన్నిటిని త్వరగా చెల్లించే విధంగా చర్యలు తీసుకొని వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అం తేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్నటు వంటి జిపిఎఫ్ డబ్బులు కూడా వెంటనే చెల్లించా లని ఉద్యోగులు దాచుకున్న డబ్బులు కావున ప్రభు త్వం తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించి ఉద్యోగుల సంక్షేమం చూడాల్సి నటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఉం దని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి కరిముల్లాషా ఖాదిరి జిల్లా సంయుక్త కార్యదర్శి సాయి అభిజిత్ సయ్యద్ జాకిర్ హుస్సేన్ తదిత రులు పాల్గొన్నారు




# సెయింట్ థామస్ స్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం 420 మంది విద్యార్థులకు ఉచిత మెగా సిరి డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ఉచి తంగా టూత్ పేస్టు, బ్రష్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రోజ్ థామస్ మాట్లాడుతూ స్కూళ్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నవ్య, డాక్టర్. బ్లెస్సి, మేనేజ ర్ జగదీష్, ఆల్ విన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంబరాలు జరు పుకున్న మన్నవ యూత్





గుంటూరు, మేజర్ న్యూస్ : స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సోమవారం రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా టీడీ %ష%పీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ గారి యూత్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని సాయిబాబా రోడ్ దగ్గర వున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీగా బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

# యోగా పోటీలకు ఎంపిక



మంగళగిరి మేజర్ న్యూస్: వైయస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో 2023-2024 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్లో యోగా (పురుషులు %డ% మహిళలు) టీమ్ ట్రయల్స్ ఎంపికలు ఎన్నారై మెడికల్ కాలేజీలో సోమవారం నిర్వహించారు. డిసెంబర్ 1 నుండి 4వ తేదీ వరకు చెన్నై అన్నా యూనివర్సిటీలో జరిగే సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యోగా ఛాంపియన్షిప్లో పాల్గొనేందుకు గాను ఈ సెలక్షన్స్ నిర్వహించడం జరిగిందని ప్రతినిధులు తెలిపారు. కార్యక్ర మంలో స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ త్రిమూర్తి, డీన్ డాక్టర్ లక్ష్మీ , ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రభోధ్, పిడి గురునాథం, యోగ అధ్యాపకులు శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

తాడేపల్లి మేజర్ న్యూస్ :56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. 7వ రోజు డిజిటల్ లైబ్రరీ గురించి చదువు అంటే మాకు ఇష్టం అనే విషయాలపై ముందుగా అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల విద్యాధికారి డి.నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు అన్నట్టుగా" చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో"అన్నట్లుగా పుస్తకం మంచి స్నేహితుడని" గ్రంథాలయాలు జ్ఞాన బాండాగారాలని"విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రంథాలయాలకి వచ్చి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ భాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.లక్ష్మి పద్మావతి, ఎం.వెంకట సుబ్బమ్మ, రహమత్ బేగం, బి.నాగరాజు,హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు పట్టణంలోని పాత పొన్నూరు శాఖా గ్రంథాలయం లో సోమవారంతో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సీ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రధానోపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనం అలవర్చుకోవటం వలన విద్యార్థులు విజ్ఞానం, క్రమశిక్షణ పొందుతారని ఆకాంక్షించారు. శాఖా గ్రంథాలయ అధికారులు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసినందుకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు బాల సుందరి, తిరుపతమ్మ, షేక్ నాజల, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.

# పుస్తక పఠనంతో ఉన్నతికి ఎదగాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదివి జీవితంలో ఉన్నతికి ఎదగాలని వైకాపా నాయకులు ఆళ్ల రవి దేవరాజు కోరారు. గుంటూరు నగరం 16వ డివిజన్ ఏటుకూరులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై వాణి, గ్రంథాలయ అధికారిని పరమేశ్వరి, సచివాలయ అడ్మిన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకాని శివాలయానికి పోటెత్తిన భక్తులు



పెదకాకాని మేజర్ న్యూస్ : మొదటి కార్తీక సోమవారం కావడంతో మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు తెల్లవారుజాము నుండి స్వామి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు ఆలయ ప్రాంగణంలోని యజ్ఞాలబావి వద్ద భక్తులు పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. మల్లేశ్వర స్వామి వారి ప్రభలతో మేళతాళాలతో భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసి మొక్కు బడులు తీర్చుకున్నారు భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కెనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధము గా క్యూల్కెనులు నడిపారు. కార్తీకమాస మొదటి సోమవారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛ్కెర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు భక్తులకు ఏ విధమ్కెన అసౌకర్యములు లేకుండా దగ్గరుండి పర్యవేక్షిం చినారు. ఆలయ శానిటేషన్ విషయమ్కె ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిం చారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరిం చినారు. గుంటూరు, కృష్ణా జిల్లాల ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యురాలు టి. కల్పలతారెడ్డి, గౌరవ దేవదాయశాఖ ట్రిబ్యునల్ ఛ్కెర్మన్ కె.వి.ఎల్. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్కెటింగ్ మరియు సహకారశాఖ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, పాలకమండలి ఛ్కెర్మన్ దర్శన ఏర్పాట్లు చేసి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, ప్రసాదము అందజేసినారు. ఆలయ ప్రాంగణములో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, పంచాయితీ శాఖ వారు సహాయ సహకారములు అందించినారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్ బాబు శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియం త్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మొదటి సోమవారము వివిధ సేవా రుసుముల ద్వారా రూ.2,34,580/-లు, ప్రసాదముల విక్రయము ద్వారా రూ. 2,15,000/-, స్పెషల్ దర్శనము రూ.1,54,500/-లు, నిత్య అన్నప్ర సాద విరాళములు రూ. 1,17,775/- ఇతర సేవలు అన్నియూ కలుపుకొని 718515/ఆదాయము వచ్చినదని ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## పేదలందరికీ సంక్షేమ పథకాలు వైకాపా తో సాధ్యం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు అన్నారు. గుంటూరు రూరల్ మండలం ఓబుల్ నాయుడుపాలెం గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను తుమ్మల సుబ్బారావు ఎగురవేశారు. కార్యక్రమంలో ఓబుల నాయుడుపాలెం గ్రామ సర్పంచ్ కెసం శ్రీలక్ష్మి బాజీ , జే సి ఎస్ కన్వీనర్ వెంకట్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సచివాలయం కన్వీనర్ లు సురగాని వేణు బాబు, వాకా చెన్నయ్య, మోదల్ జిలానీ బేగ్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్య క్రమంలో పాల్గొన్నారు.

## కులగణన ను స్వాగతిస్తున్నాం చిత్తశుద్ధితో చేయాలి :నాయీబ్రాహ్మణ జేఏసీ



గుంటూరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నర సింహారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులాల వారీ గా అధికారికంగా సర్వే కులగణన చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియను చిత్తశుద్ధిగా చేయుటకు స్వాగతిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తెలిపారు. సోమవారం రీజనల్ కాన్ఫరెన్స్ క్యాస్ట్ సర్వే 20 23 ప్రాంతీయ సమా వేశము ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధ్యక్షతన వివిధ కుల సంఘాల ప్రతినిధులతో విజయవాడ లో జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి ఆంధ్రప్ర దేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటి కొండ నరసింహారావు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు అయినప్పటికీ భారతదేశంలో జంతువులకి ఏ జాతి జంతు వులు ఎన్ని ఉన్నాయి అనే లెక్క తేల్చిన ఆయా ప్రభుత్వాలు ఏ జాతి ప్రజలు ఎందరు ఉన్నారు అని జనగణనలో కులగణన ను సేకరించ డంలో వైఫల్యం చెందాయని తద్వారా పేద బలహీన వర్గాల నాయీ బ్రాహ్మణ రజక కుమ్మరి కమ్మరి వడ్డెర బోయ జంగం ఆర్య కటిక పాముల బుడబుక్కల యానాది ఎరుకల లాంటి అత్యంత వెనుకబడిన కులాలు మరి యు సంచార జాతులు సామాజి కంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదల లేక నిర్వీర్యానికి గుర య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారంలో వాటా దక్కటానికి విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వే షన్లు ప్రమోషన్లు మరియు రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాప్రతినిధులుగా హక్కును పొందటానికి జనగణనలలో కులగణన సేకరించడం ద్వారా ఎంతగానో ఉపయోగపడు తుందని విశ్వసించారు. కులగనన సేకరించు క్రమంలో నాయీ బ్రాహ్మ ణులు క్షవరవృత్తి దారులు వాయిద్యకళాకారులు, ఆర్ ఎం పి వైద్యులు ఆయా వృత్తులలో ఉన్న వారిని గణాంకాలు కూడా తీయాలనికోరారు. నాయీబ్రాహ్మణ వాయిద్య కళాకారులు శు భకార్యాల నిమిత్తము ఆయా సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి నెలలు తరబడి సేవలందిస్తూ ఉంటారు నాయీబ్రాహ్మణ ఆర్ఎంపి వైద్యులు పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి మారు మూల గ్రామాలకు వెళ్లి అనేక రోజులుగా సేవలం దిస్తూ ఉంటారు సంచార జాతులు ఈ రాష్ట్రంలో అనేకమంది ఉన్నారు వారు కూడా స్థిరంగా ఒకే చోట ఉండే పరిస్థితి లేదు కనుక రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించే కులగణన సేకరణ విషయంలో ఒక నెల రోజులు ముందుగానే స్పష్టమైన ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి పేద వర్గాలకు ఇబ్బంది వాటిల్లకుండా జరపాలని నరసింహారావు కోరారు. అంతేకాకుండా పనిలో పనిగా మహిళ లకు 33% రిజర్వేషన్ల విషయంలో కూడా సామా జిక న్యాయం జరగాలి అంటే ఏ కులాల్లో ఎంత మంది మహిళలు ఉన్నారో కూడా లెక్కలు తేల్చాల ని అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆం ధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ మరియు జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు వినతి పత్రం అందజేసి సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావడం రాష్టానికి శుభ పరిణామం



గుంటూరు, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు కి బెయిల్ వచ్చిన సందర్భంగా దేగల ప్రభాకర్ హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసం వద్ద బాణ సంచా పేల్చి స్వీట్లు పంచారు. అనంతరం చంద్ర బాబు నాయుడుని మరియాదా పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చం ద్రబాబు నాయుడు తప్పు చేశారని నిరూపించ లేకపోయావు జగన్ రెడ్డి.. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం, సూర్యుడు పై ఉమ్మి వేస్తే అది నీపైనే పడుతుందని గ్రహించు జగన్ రెడ్డి అని అన్నారు. తప్పుడు కేసులు పెట్టి నాయకులపై కక్ష పూరితంగా వ్యవహరించడం దారుణం, అక్రమ కేసులపై మా పోరాటం ఫలించిందన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవని నిరూపిత మైందన్నారు. చంద్రబాబు ఒకసారి జనం మధ్యలోకి వస్తే వైసీపీ పతనం ప్రారంభమవుతుందని ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ఇన్ని రోజులు చంద్రబాబు పై ఇష్టానుసారం మాట్లాడిన వారు ఇక నుంచి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఒక వ్యక్తి ప్రజల గుండెల్లో ఈ స్థాయిలో చెరగని ముద్ర వేసు కోవడం చాలా అరుదు అని ప్రభాకర్ అన్నారు. చంద్రబాబు తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఏ మచ్చా లేని చంద్రబాబును దుర్మార్గుడు జగన్

## అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసిన వైసిపి ప్రభుత్వం



తాడికొండ మేజర్ న్యూస్: అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న దేప్రభుత్వ ఉద్దేశమని వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు నిడుముక్కల గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం జరిగింది ఈ సం దర్భంగా పార్టీ జెండా ను ఆవిష్కరణ చేశారు అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల ను అమలు చేయటం జరిగిందన్నారు అవినీతిరహిత పాలనను అందిం చేందుకు సచి వాల య వ్యవస్థను తీసుకురావటం జరిగింద న్నారు చేయూత అమ్మ ఒడి జగనన్న ఆరోగ్య సురక్ష మొదలైన పథకాల గురించి వివరించారు కుల మత పార్టీలక తీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు నిడుముక్కల గ్రామానికి 26 కోట్ల రూపాయలు సంక్షేమ కింద విడుదల చేశామని చెప్పారు అదే విధంగా వైద్యశాల నిర్మాణానికి కోటి 70 లక్షలు సచివాలయానికి 40 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడు అయినా పేదల గురించి పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు ఎన్నికలు సమీపిస్తున్న వేళ మీకు అది చేస్తాం ఇది చేస్తామని బూటకపు వాగ్దానాలు ఇచ్చే వారు మీ ముందుకు వస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు రత్న కుమారి యేసు రత్నం ఎంపీటీసీ సుశీలమాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు పార్టీ మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి యార్డ్చైర్మన్ చిమట పూర్ణచంద్రరావు పార్టీ నాయకులు అత్తోట అక్కయ్య కోట శ్రీనివాసరావు బాకీ వెంకటస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికార ప్రభుత్వం పని అయిపోయింది : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతు నాలుగు రోజులు ఆలస్యం అయిన ప్పటికీ నిజమే గెలుస్తుంది అనడానికి నిలువెత్తు సాక్ష్యం ఈరోజు చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడమని, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సినిమా ఇక అయిపోయిందని ఎన్నో విశ్వ ప్రయత్నాలు చేసి అబద్దాలను నిజాలు చేయాలని ప్రయత్నించిన ప్పటికీ న్యాయం నిజం వైపే నిలిచిందిని అధికా రపక్షం దుహంకారంతో, అధికార బలంతో లేనిది ఉన్నట్టుగా సృష్టించి నెపం మోపాలి అనే ఏకైక లక్ష్యంతోనే ఈ అభియోగాలు చేయడం జరిగిందని త్వరలోనే చంద్రబాబుపై కేసును కొట్టివేసి ఇవి అభియోగం మాత్రమే ఆధారాలు లేవని నిరూపించ బడతాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడిన నాటకం ప్రజలందరు తెలుసుకున్నారని చంద్రబా బు పై అక్రమ కేసులు బనాయించి ఒక్క సాక్ష్యం కూడా చూపించలేని రాష్ట్ర ప్రభుత్వం. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో ఒక గజ దొంగని నాలుగు నెలలలో ఎన్నికలు రాబోతున్నాయి రాష్ట్ర ప్రజాలందరు చంద్రబాబు కు మద్దతు గా నిలవాలని చంద్రబాబు బెయిల్ పై తీర్పు రావటం ఇది తొలి విజయంగా భావిస్తున్నాని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేనపార్టీ రాబోయే రోజుల్లో సమైక్యంగా ప్రభుత్వన్ని ఏర్పాటు చేయబోతున్నాని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యల్లవుల అశోక్, ముప్పవరపు భారతి, కొనకళ్ల సత్యం, శ్రీను నాయక్,దయారత్నం,జమీర్,ఖరీముల్లా, పద్మావతి, గుడిపల్లి వాణి, వేములకొండ శ్రీను, హఫీజ్, ఖుదూస్,విజయలక్ష్మి,మున్వర్, హఫీజ్, వెల్చూరి కిరణ్, అబ్దుల్ సలీమ్, ఉస్మాన్, బ్రహ్మసాని శీను, సూర్య శీను, మురళీకృష్ణ, గొల్ల ప్రభాకర్, జబి, బలరాం,ఫిరోజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ పై యరపతినేని, టీడీపీ శ్రేణులు హర్షం



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ నవంబర్ 20: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర హైకోర్టు బెయిల్ మంజూరు చేయటంపై టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గురజాల మాజీ శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడుకి బెయిల్ రావడపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ నాయకుడు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ కుట్రపూరి తంగా ఆధారాలు లేని కేసుల్లో ఇరికించిందన్నారు. అలాగే చంద్రబాబునాయుడుకి బెయిల్ రాకుండా వైసీపి అడ్డుకుంద న్నారు. అనంతరం చంద్రబాబు జిందాబాద్, యరపతినేని జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారిపై టపాసులు పేల్చుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, బీసీ నాయకులు తురక వీరాస్వామి, మైనార్టీ నాయకులు అమీర్ అలీ, దళిత నాయకులు పనితి రవి, పిల్లి చెన్నారావు, జనసేన పార్టీ నాయకులు కె రమేష్ , కాసిం టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనం పై నుండి దూకిన విద్యార్థిని



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఉమా అనే విద్యార్థిని పాఠశాల భవనం నుంచి కిందకు దూకిన సంఘటన సోమవారం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల కథనం ప్రకారం బాలిక ప్రయత్నాంగా దూకింది అంటు న్నారు. దూకిందా లేక ప్రమాద వశాత్తు పడిందా అని కొం దరు చర్చించుకుంటున్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు హుటా వుటిన ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్యపరిస్థితి తెలియ రాలేదు. ఈ విషయంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## మూడు సెల్ ఫోనులు బాధితులకు అప్పగింత



చిలకలూరిపేట, మేజర్,న్యూస్: ఎస్పీ ఉత్తర్వులు మేరకు రూరల్ ఎస్సై రవి కృష్ణ రూరల్ మండల పరిధిలో పోయిన లేదా అపహరణకు గురైన సెల్‌ఫోన్స్‌ను రికవరీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం రికవరి అయిన మూడుమొబైల్స్‌ను బాధితులకు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ ఎవరి ఫోను వారి దగ్గర జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. పోయిన ప్రతి పోను రికవరీ చేయడం సాధ్యం కాదు కాబట్టి పోకుండా చూసుకోవాలన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మా నంద రెడ్డి డిగ్రీ కళాశాలలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరికి న్యాయమే గెలిచింది

### ఇకనైనా ప్రభుత్వం దుర్బుద్ధి మానుకోవాలి

### సుదీర్ఘ అనుభవం ముందు ఓడిపోయిన సైకో

### రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమే



నేటి దినపత్రిక సూర్య పల్నాడు బ్యూరో దుర్బుద్ధి రాజకీయాలు చేస్తూ అక్రమ కేసులు బనాయించిన ప్రభుత్వంపై చివరకు న్యాయమే గెలిచిందని గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. కోట్ల చంద్రబాబునాయుడు కి బెయిల్ మంజూరైన నేపథ్యంలో యరపతినేని పత్రిక ప్రకటన విడుదల చేశారు.సంతోషంగా ఉంది. రాజకీయాలు స్పీడ్ అందుకొని ఉన్నాయి. ఓడిపోతామన్న భయంతో జగన్ ప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించిందన్నారు. మూడు రోజులు జైల్లో పెట్టిందన్నారు. చివరికి గెలిచిందన్నారు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం,14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి జాతీయ రాజకీయాల్లో కీలక భూమి పోషించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పైన సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పరాయించారన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలవకుండా చెయ్యాలనే ఒక దుర్బుద్ధితోని పెట్టిన కేసులు కొంతకాలం ఇబ్బంది పెట్టినా.. చివరికి న్యాయస్థానాల్లో న్యాయమే గెలిచిందన్నారు. బెయిల్ లభించడం అదేవిధంగా మిగతా కేసులు కూడా అక్రమంగా పెట్టిన కేసుల్లో కూడా బెయిల్ రావాలన్నారు. సుప్రీంకోర్టులో కూడా 17(ఏ) పైన క్లారిటీ వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు అన్ని కేసుల నుండి బయటపడి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం కోసం మరలా రాబోయే ఎన్నికల్లో ఈ సైకో ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ని ఏ విధంగా అన్ని విధాలుగా నాశనం చేసిందో, ఈ క్రైసిస్ నుండి ఆంధ్రప్రదేశ్ ని గట్టెక్కించి, మరలా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాతనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగతిని సాధిస్తుందన్నారు. కేసులు పెట్టి అక్రమంగా 52 రోజులు జైల్లో పెట్టడం ఈరోజు 5 కోట్ల ఆంధ్రులు కూడా తీవ్రంగా దాన్ని వ్యతిరేకించారు. పూర్తి అవినీతిలో కూరుకుపోయి 32 సిబిఐ కేసుల్లో ఇరుక్కుని 16 నెలలు జైలు జీవితం గడిపొచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎదుటి వాళ్ళ మీద కూడా బురదజల్లాలనే భాగంగానే ఇవన్నీ తప్పుడు కేసులు బనాయించడం జరిగిందన్నారు. లిక్కర్ ని అవినీతిమయం చేసి నాసిరకం లిక్కర్ ని తయారు చేసి లక్షలాది మంది ఆరోగ్యాన్ని చెడగొట్టారన్నారు. ఈరోజు ఇబ్బందులపాలు చేసిన జగన్మోహన్ రెడ్డి, తమ్ముడికి ఇసుక కట్టబెట్టి ఇసుకని అవినీతిలో సెంట్రలైజ్ చేశారన్నారు. పదిన్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఆ డబ్బులు ఏం చేశాడో కూడా చెప్పలేని దుస్థితిలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. ఈరోజు పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, సొంత సంక్షేమాన్ని పెంచుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ కి రాజధాని లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి ఈరోజు తెలుగు దేశం పార్టీ నాయకులపై, జనసేన నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. దీన్ని ముక్తకంఠంతోని పార్టీలకతీతంగా ఖండించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థాన్నాల్లో నిలబడవు. తాత్కాలికంగా ఇబ్బం దులు పెట్టినా అంతిమంగా న్యాయం గెలుస్తుందనే ఒక దృఢ సంకల్పం ఉందన్నారు. ఈ క్రైసిస్ ని అధిగమించి, పార్టీలకతీతంగా సైకో ప్రభుత్వాన్ని గద్దెదించి, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరిచే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించి, అంబేద్కర్ గారి రాజ్యాంగం అమలయ్యే చూడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అందరూ కూడా ఈసారి పార్టీలకతీతంగా సహకరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఈ సైకో ప్రభుత్వంపై పోరాడి విజయం సాధించి, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడంలో రెండు పార్టీలు కీలక భూమి పోషించాలని చెప్పి కూడా తెలియజేసుకుంటూ, పల్నాడు ప్రాంతంలో ముఖ్యంగా గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో కూడా ఒక అరాచకమైన పరిస్థితులు ఈరోజు రాజ్యమేలతా వున్నాయి. దాన్ని కూడా ఈ సైకో ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్న అధికారులు ఎవరైనా సరే ఇప్పటికైనా మానుకొని, ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం కల్పించిన చట్ట ప్రకారం విధులు నిర్వహించాల్సిందిగా కోరుతూ, చంద్రబాబు నాయుడు గారికి రెగ్యులర్ బెయిల్ రావడాన్ని పూర్తిగా సంతోషిస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా సంఘటితంగా పోరాడాలని చెప్పి కూడా తెలియజేస్తున్నాం.

## బీసీల అభ్యున్నతే లక్ష్యంగా రౌండ్ టేబుల్ సమావేశాం

### సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు డా॥చదలవాడ పిలుపు

నరసరావుపేట (మేజర్ న్యూస్): బీసీల అభివృద్ధి,అభ్యున్నతి లక్ష్యంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాలను బీసీ నేతలు,కార్యకర్తలు ఐక్యంగా విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. మంగళవారం నరసరావుపేటలో నిర్వహించనున్న 'ప్రభుత్వ నమ్మక ద్రోహం పై ఐక్య పోరాటం రౌండ్ టేబుల్ సమావేశం' ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో బీసీలు ఓటర్లుగా మిగిలిపోతున్నారన్నారు.దాడులు,దౌర్జన్యాలతో బీసీలను బతకడమే కష్టం అనేలా చేశారన్నారు. నరసరావుపేటలోని బీసీ కుల సంఘాలు,అఖిలపక్ష నాయకులు సమా వేశానికి హాజరై తమ అభిప్రాయాలు తెలియజేసి బీసీ హక్కుల కోసం జరిగే పోరాటంలో భాగ స్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,నరసరావుపేట మాజీ ఎం పీపీ కడియం కోటి సుబ్బారావు,మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్,మాబు,బీసీ నాయకులు తిరు మలకొండ నరసింహారావు,మడక ప్రసాద్,మంజుల ఆంజనేయులు, చింతిరాల బాలు పాల్గొన్నారు.

## సాగర్‌లో టీడీపీ, జనసేన నేతల సంబరాలు



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: టీడీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో విజయ పురిసౌత్‌లోని సోమవారం టీడీపీ, జనసేన నేతలు చంద్రబాబు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. టీడీపీ, జనసేన నేతలు చంద్రబాబు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.స్థానిక అంబేద్కర్ సెంటర్‌కు టీడీపీ,జనసేన శ్రేణులు భారీగా తరలివచ్చి చంద్ర బాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, జనసేన అధ్యక్షుడు రాహుల్, ఎరిపల్లి వెంకటేశ్వర్లు,చెల్లూరి అప్పలరాజు,కట్టారాజు,సురాడా అశోక్,చరణ్, మైలపల్లి అప్పలరాజు, స్వామి నాయక్,గంటా ధనుంజయరావు, రాంచంద్,కట్టా రాజు, రావుల శ్రీను,ఏసు, బాణావత్ సోమా, బాణావత్ రంగా తదితరులు పాల్గొన్నారు.

### ఈపూరులో...

మండలంలోని ఈపూరు,ముప్పాళ్ళ గ్రామంలో చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు ఆధ్వర్యంలో సోమవారం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇదుపులపాటి అనమయ్య,కంచెటి చందర్రావు,జాస్తి బుచ్చారావు, పులుకూరి శ్రీనివాసరావు,ఊట్ల పాపారావు, పులుకూరి రంగారావు,సూరే కోటయ్య,మద్దినేని గోవిందరాజులు,సూరే పున్నయ్య,విడతలపాటి కోటయ్య,ఒంగోలు నాగేశ్వరరావు,సూరే సురేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందించిన ఎమ్మార్వో నళిని

రాజుపాలెం మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెంశాఖ గ్రంథాల యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించారు, సోమవారం ముగింపు ఉత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మార్వో నళిని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయ ప్రాధాన్యత గురించి అలాగే పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు గ్రంథాలయాలను వియోగించుకోవాలని, వాటి ప్రాధాన్యత గురించి వివరించారు, ఈ వారోత్సవాల సందర్భంగా వివిధ స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, వకృత్వము, చిత్రలేఖనం మొదలగు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మార్వో నళిని బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కవిత, గ్రంథాలయ శాఖ అధికారి కె ఎస్ ఎస్ ప్రసాదు, ఉపాధ్యాయులు సత్తార్, హరిబాబు, అనసూయ, నరసింహారావు మరియు పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు వెంకటేష్, రోశయ్య పాల్గొన్నారు.

## రోడ్డు రోలర్ ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

### పరిస్థితి విషమం

వెల్దుర్తి మేజర్ న్యూస్:ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని హైవే రోడ్డు పనులు చేస్తున్న రోడ్డు రోలర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలైన ఘటన సోమవారం మండల పరిధిలోని మండాది సమీపంలో చోటుచేసు కుంది. వివరాలు ఇలా ఉన్నాయి వెల్దుర్తి మండలం రచ్చమలపాడు గ్రామానికి చెందిన మోడేపల్లి ఆంజనేయులు మాచర్లలో కార్పెంటర్ పనిచేస్తుంటాడు. రోజువారీ విధుల్లో భాగంగా మాచర్ల వెళ్తుండగా మాచర్ల - శ్రీశైలం ప్రధాన రహదారిపై హైవే పనులు చేస్తున్న రోడ్డు రోలర్ బలంగా ఢీ కొట్టడంతో ద్విచ్రవాహనంపై ఉన్న ఆంజనేయులు ప్రక్కనే ఉన్న గుంతలో పడిపోయాడు. రాళ్లపై పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. ప్రస్తుతం నరసరావుపేట లో చికిత్స పొందుతున్నారు. అయితే క్షతగాత్రుడికి బ్రెయిన్ డెడ్ అయినట్లుగా కుటుంబ సభ్యులకు ప్రాథమికంగా సమాచారం అందించారు.

రోడ్డు రోలర్ డ్రైవర్ వెనుకనున్న వాహనదారులను చూసుకోకుండా నిర్లక్ష్యంగాలి వ్యవహరించడం వలనే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.